Visakha Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

V A S BHASKAR
+91 9063233197
yas.bhaskar@yahoo.co.in
EPF
ESIC
LABOUR OFFICE
PSARA LICENCES
CLIENT AUDITS
SECURITY SERVICES
PAYROLL

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 271 విశాఖపట్నం, 14 ఆగస్టు 2024 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

## సెప్టెంబర్ 9న జీఎస్టీ కౌన్సిల్ భేటీ.. స్లాబులు కుదించే ఛాన్స్?



**ఢిల్లీ:** జీఎస్టీ మండలి తదుపరి సమావేశం తేదీ ఖరారైంది. సెప్టెంబర్ 9న కౌన్సిల్ భేటీ కానుంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ఢిల్లీలో కౌన్సిల్ 54వ సమావేశం జరగనుందని జీఎస్టీ కౌన్సిల్ ఎక్స్‌లో పోస్ట్ చేసింది. చివరి సారిగా జూన్ 22న భేటీ అయ్యింది. తదుపరి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

జీఎస్టీ విషయంలో అత్యున్నత నిర్ణయాక మండలి అయిన జీఎస్టీ కౌన్సిల్‌లో కేంద్ర ఆర్థిక మంత్రితో పాటు రాష్ట్రాల ఆర్థిక మంత్రులు సభ్యులుగా ఉంటారు. వచ్చే నెల జరగబోయే ఈ సమావేశంలో రేట్ల హేతుబద్ధీకరణపై చర్చించే అవకాశం ఉంది. ప్రస్తుతం ఉన్న పన్ను స్లాబులను కుదించే అవకాశం ఉంది. గత సమావేశంలోనే ఈ మేరకు నిర్మలా సీతారామన్ ప్రకటన చేశారు. బిహార్ డిప్యూటీ సీఎం సుమంత్ చౌదరి దీనిపై ప్రజంటేషన్ ఇవ్వనున్నారు. బీమాపై జీఎస్టీ తొలగించాలన్న డిమాండ్ తెరపైకి వచ్చిన వేళ ప్రస్తుత ఉన్న జీఎస్టీని తగ్గించే అవకాశమూ ఉందన్న అంచనాలు వెలువడుతున్నాయి.

## ఏపీలో కాగిత రహిత క్యాబినెట్ సమావేశాలు



అమరావతి: రాష్ట్రంలో కాగిత రహిత క్యాబినెట్ సమావేశం నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగా మంత్రులకు ఐప్యాడ్‌లు ఇవ్వాలని నిర్ణయించారు. ఇకపై క్యాబినెట్ సమావేశాలు ఎలక్ట్రానిక్ ఫార్మాట్‌లోనే జరుగుతాయని సీఎం గత కేబినెట్‌లో మంత్రులకు తెలిపారు. 2017లోనూ సీఎంగా చంద్రబాబు కాగిత రహిత క్యాబినెట్ సమావేశాలకు శ్రీకారం చుట్టారు. అజెండా అంశాల ఆధారంగా ప్రతి క్యాబినెట్ సమావేశానికి ప్రభుత్వం 40 సెట్ల నోట్స్ ముద్రిస్తున్నారు. ఇకపై ఆ నోట్స్ అన్నీ సాఫ్ట్ కాపీల రూపంలో మంత్రులకు, సంబంధిత అధికారులకూ ప్రభుత్వం అందజేయనుంది. ఈ-కేబినెట్ వల్ల ప్రింటింగ్ ఖర్చులు ఆదా కావడంతో పాటు లీకేజీల నియంత్రణ సాధ్యమవుతుందని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి.

## వైసీపీని వదిలి కూటమిలోకి చేరేందుకు అనేకమంది సిద్ధంగా ఉన్నారు : వంగలపూడి అనిత



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ కూడా వేయనివ్వలేదు. అలాంటి పరిస్థితుల్లో అప్పుడు టీడీపీ పోటీ చేయలేదు. విలువలకు కట్టుబడే ఇపుడు పోటీ చేయడం లేదు. మేము గెలవాలనుకుంటే మాకు ఈజీ. వైసీపీని వదిలి కూటమిలోకి చేరేందుకు అనేకమంది సిద్ధంగా ఉన్నారు. మండలి వద్దన్న వ్యక్తి ఇపుడు అభ్యర్థిని పోటీకి పెట్టారు. డ్రైవర్‌ని చంపిన వాడు ఎమ్మెల్సీ. తాజాగా ఓ ఎమ్మెల్సీ సంగతి చూస్తున్నాం. తన భద్రత గురుంచి జగన్ గగ్గోలు చేస్తున్నాడు. జగన్ ఓ ఎమ్మెల్యే మాత్రమే అని గుర్తుంచుకోవాలి. అయినా 58 మందితో భద్రత ఇస్తున్నాం. జగన్ భార్యకు తల్లికి 2+2 సెక్యూరిటీ ఇస్తున్నాం. సీఎం గా వున్నప్పుడు స్పెషల్ సెక్యూరిటీ ఫోర్స్ ఏర్పాటు చేసుకున్నాడు. 958 మందిని పెట్టుకుని వందల కోట్లు దుర్వినియోగం చేసాడు. కూటమి హయాంలో భువనమ్మకు సెక్యూరిటీ ఇవ్వలేదు.

**జగన్ అధికారంలో వున్నప్పుడు ప్రతిపక్షాల గొంతు నొక్కారు: పల్లా**

పెద్దల సభకు గౌరవించేలా అధినేత చంద్రబాబు నిర్ణయం

(మిగతా 2లో)

## మాజీ ప్రధాని షేక్ హసీనాపై హత్య కేసు



**ఢాకా :** బంగ్లాదేశ్ బహిష్కృత ప్రధాని షేక్ హసీనాపై హత్య కేసు నమోదైంది. గత నెలలో హింసాత్మక ఘటనల్లో ఓ కిరాణా షాపు యజమాని మృతిపై ఆమెతో పాటు మరో ఆరుగురిపై హత్య కేసు నమోదు చేసినట్లు స్థానిక మీడియా మంగళవారం ప్రకటించింది. దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటనలు ఆమె ప్రభుత్వాన్ని కూల్చివేసిన సంగతి తెలిసిందే. బంగ్లాదేశ్‌ను విడిచిపెట్టిన అనంతరం హసీనాపై నమోదైన మొదటి కేసు ఇదే. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఉన్నారు.

కిరణా షాపు యజమాని అబు సయ్యద్ శ్రేయోభిలాషి ఈ కేసు దాఖలు చేసినట్లు మీడియా తెలిపింది. జులై 19న మొహమ్మద్‌పూర్‌లో రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ సాగిన ఆందోళనపై పోలీసులు జరిపిన కాల్పుల్లో సయ్యద్ మరణించినట్లు పేర్కొన్నారు.

(మిగతా 2లో)

## వైజాగ్ డైనోసార్ పార్క్‌లో అగ్ని ప్రమాదం




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలోని డైనోసార్ పార్క్ లో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. ఆర్కే బీచ్ రోడ్ లో ఉన్న ఈ పార్క్ లో మంటలు ఎగసిపడుతున్నాయి. భారీగా పొగ వెలువడుతుండడంతో స్థానికుల్లో భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిప్రమాదంపై స్థానికులు సమాచారం అందించగా.. అగ్నిమాపక సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని మంటలు ఆర్పేందుకు కృషి చేస్తున్నారు. బీచ్ రోడ్డు పక్కనే ఉన్న డైనోసార్ పార్క్ లో ఈ ప్రమాదం జరిగింది. పెద్ద ఎత్తున మంటలు, పొగ ఎగసిపడుతుండడంతో రోడ్డుపై ట్రాఫిక్ కు అంతరాయం కలుగుతోంది. కాగా, ఈ అగ్ని ప్రమాదం ఎలా జరిగిందనే వివరాలు తెలియరాలేదని అధికారులు చెప్పారు.

## అపోహలు విడనాడి అవయవదానంకు ముందుకురావాలి




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఒకరి అవయవదానంతో కొందరి జీవితాల్లో వెలుగులు నింపవచ్చని, కావున అపోహలు విడనాడి అవయవ దానం చేసేందుకు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేం ధిర ప్రసాద్ జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. అవయవదానం తప్పుకాదని, మహోత్తర కార్యక్రమమని ఆయన అభిప్రాయపడ్డారు. ఇటువంటి మహోత్తర కార్యక్రమంలో భాగ స్వామ్యం కావడం ఆనందంగా ఉంద న్నారు. ప్రపంచ అవయవదాన దినో త్సవం సందర్భంగా రాష్ట్ర జీవన్ దాన్ ఆధ్వర్యంలో అవయవదాన అవ గాహనా కార్యక్రమం స్థానిక ఉడా చిల్డ్రన్స్ ఎరీనాలో మంగళవారం ఉదయం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. దేశవ్యాప్తంగా సుమారు 5 లక్షల మంది అవయవాల కోసం నిరీ క్షిస్తున్నారని, ఇంతమందికి అవయ వాలు లభించకపోవడానికి ప్రజల్లో సరైన అవగాహనా లేకపోవడమేనని అన్నారు. అవయవదానం చేయగలిగి ఉనప్పటికీ అపోహలతో ముందుకు రావడం లేదని తెలిపారు. కావున దీనిపై వైద్య సిబ్బంది, ఎన్.జి.ఓలు ప్రజలకు అవగాహనా కల్పించి అవయవదానంకు ముందుకు వచ్చేలా ప్రజలను చైతన్య పరచాలని కోరారు. అవయవ దానంతో ఎటువంటి నష్టం ఉండబోదనే అభిప్రాయానికి ప్రజలు రావాలని కలెక్టర్ ఆకాంక్షించారు. బ్రెయిన్ డెడ్ అయి, కుటుంబ సభ్యుల పూర్తి అంగీకారంతో మాత్రమే అవ యవాలను తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. అలాగే ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు ఇతరు లకు అవయవాలను అమర్చడం జరు గుతుందని ఆయన స్పష్టం చేసారు. డబ్బులు చెల్లిస్తే అవయవాలు లభిస్తా యానే దళారుల మోసపూరితా ప్రలోభా లకు గురికావద్దని కలెక్టర్ హితవు పలికారు.

(మిగతా 2లో)

## వైద్య కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా సీట్ల కేటాయింపు జీవోపై హైకోర్టు స్టే




అమరావతి: వైద్య కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా సీట్ల కేటాయింపు జీవో నిలిపివేస్తూ ఏపీ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. జీవోను సవాల్ చేస్తూ మెడికల్ విద్యార్థులు దాఖలు చేసిన పిటిషన్‌పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. మెడికల్ సీట్లు పెంచి ఈడబ్ల్యూఎస్ కింద సీట్లు ఇవ్వాలని పిటిషనర్ తరపు న్యాయవాది ఠాకూర్ వాదించారు. ప్రైవేటు కళాశాలల్లో సీట్లు పెంచకుండానే ఈడబ్ల్యూఎస్ కింద సీట్లు ఇవ్వాలని ప్రభుత్వం జీవో జారీ చేసిందని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

సీట్లు పెంచకుండా ఈడబ్ల్యూఎస్ కోటా కింద సీట్లు కేటాయిస్తే ఓపెన్ కేటగిరీ విద్యార్డులు నష్టపోతారని వివరించారు. తక్షణమే ఈ జీవోను

(మిగతా 2లో)

## మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట్లో ఏసీబీ సోదాలు.. కీలక పత్రాలు స్వాధీనం



మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నంలోని జోగి రమేశ్ నివాసంలో ఏసీబీ తనిఖీలు కొనసాగుతున్నాయి. 15 మంది ఏసీబీ అధికారుల బృందం మంగళవారం ఉదయం ఆయన ఇంటికి చేరుకుని సోదాలు చేపట్టారు. అగ్రి గోల్డ్ భూముల వ్యవహారంపై ఏసీబీ అధికారులు తనిఖీ చేస్తున్నట్లు సమాచారం.

అగ్రిగోల్డ్ భూముల వ్యవహారంలోనే జోగి రమేష్‌పై ఏసీబీకి ఫిర్యాదులు అందాయి. భూముల రిజిస్ట్రేషన్లలో అక్రమాలకు పాల్పడినట్టు ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలోనే ఇందుకు సంబంధించిన రికార్డులు, డాక్యుమెంట్లను ఏసీబీ అధికారులు పరిశీలిస్తున్నారు. జోగు రమేశ్ ఇంటిని పూర్తిగా కంట్రోల్‌లోకి తీసుకున్న ఏసీబీ అధికారులు సోదాలు చేస్తున్నారు.

గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నివాసంపై దాడి కేసుతోపాటు అగ్రిగోల్డ్ భూవివాదం విషయంలోనూ జోగి రమేష్‌పై కేసులు ఉన్నాయి. భూ వివాదంపై గత నెలలోనే డీజీపీ విచారణకు ఆదేశించారు. డీజీపీ ఆదేశాలతోనే ఏసీబీ అధికారులు రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. జోగి రమేష్ ఓవైపు చంద్రబాబు ఇంటిపై దాడి కేసు లో నిందుతునిగా ఉన్నారు.

అగ్రిగోల్డ్ భూముల కొనుగోళ్లలో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. అగ్రిగోల్డ్ భూములను అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని జోగి రమేష్‌పై ఫిర్యాదు

(మిగతా 2లో)

## మూడు రోజుల పాటు భారీ వర్షాలు



తెలుగు రాష్ట్రాల్లో వర్షాలు విస్తారంగా కురుస్తున్నాయి.. ఈ క్రమంలో వాతావరణ శాఖ మరో మూడు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.. నిన్నటి ద్రోణి ఇప్పుడు రాయలసీమ నుండి కొమొరిన్ ప్రాంతం వరకు విస్తరించి సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో కొనసాగుతున్నదని.. దీని ప్రభావంతో ఏపీలో మరో మూడు రోజుల పాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు భారత వాతావరణ శాఖ మంగళవారం ప్రకటన విడుదల చేసింది.. రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు.

ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ %ు% యానాం :- మంగళవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాకాశముంది.

బుధవారం, గురువారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాకాశముంది.

దక్షిణ కోస్తా ఆంధ్ర ప్రదేశ్ :- మంగళవారం, బుధవారం, గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

రాయలసీమ :-మంగళవారం, బుధవారం తేలికపాటి నుండి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్నిచోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

గురువారం తేలికపాటి నుంచి మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశముంది.

# ప్రతి పోరడు మంచి పౌరుడైతే..!




కొంతమంది కుర్రవాళ్ళు పుట్టుకతో వృద్ధులు.. పేర్లకి..పకీర్లకి..పుకార్లకి నిబద్ధులు..!

ఇలా అన్న శ్రీశ్రీనే కొంతమంది యువకులు ముందు యుగం దూతలు.. పావన నవజీవన బృందావన నిర్మాతలు..!

ఇలా కూడా అన్నాడు.. కత్తికి రెండు పక్కల పదును.. మహాకవి కలానికీ అన్ని పక్కలా పదునే..!

అయితే ఎటు పోతోంది నేటి యువత.. ఈ దేశభవిత..!?

వయసు వచ్చే పాటికి రెక్కలు తొడిగి విదేశాలకు పోవాలన్న తపన.. అందుకోసమే యాతన.. ఇది చదువుకున్నోడి తీరు..!

జంక్షన్లు.. ఫంక్షన్లు.. అయితే రాజకీయ నాయకుడు.. లేదంటే సినిమా హీరో.. వీళ్లే రోల్ మోడల్స్.. జీవితానికో ఎజెండా లేక ఎవరో ఒకరి జెండా మోస్తూ.. ఎంత వయసొచ్చినా తల్లితండ్రులే వీరి బరువు మోస్తూ..!

రంగుల చొక్కాలు. చిరిగుల పంట్లాలు.. చేతిలో మిక్సురు పొట్లాలు.. వింత వింత కటింగులు.. హైస్పీడు బళ్ళు.. బాధ్యత లేని బ్రతుకులు..! అబ్బాయిలైతే నిక్కర్లు.. అమ్మాయిలేమో గుతు బనీన్లు.. పొట్టి ప్యాంట్లు.. ఇదే డ్రెస్.. రోడ్డే అడ్రస్..! మొబైలే సర్వస్వం.. అందరూ దానికే వశం..!!

ఎక్కడ చూసినా ఇదే మూక.. సినిమా విడుదలైతే హంగామా.. అమ్మ అయ్య పుట్టినరోజు గుర్తుండదు గాని అభిమాన నేత బర్త్ డే ఊరంతటికీ పండగే.. ఎన్నికల్లో ఇతడే కార్యకర్త.. జెండా కట్టేది.. జనాన్ని తెచ్చేది.. అవసరమైతే ప్రత్యర్థిని బెదరించేది.. డబ్బులు పంచేది.. దొంగ ఓటు వేసేది.. అన్నీ యూతే.. నోరిప్పితే బూతే.. సాయంత్రం అందే మందు.. అర్ధరాత్రి దాకా రోడ్డుపై చిందు.. అందరూ పడుకునే వేళకి ఇంటికి చేరి కాలింగ్ బెల్లు మోత.. ఇదేగా ఆధునిక యువత..!

అందరూ అలా అని కాదు.. అయితే అత్యధికం అదే తీరు గమ్యం తెలియని గమనం.. లక్ష్యం లేని చదువు.. బాధ్యత ఉండని తిరుగుడు.. పెద్దలు సుద్దులు చెబితే సణుగుడు.. కేకలేస్తే తిరుగుబాటు.. చివరికి ఏదో ఉద్యోగంతో జరుగుబాటు..!

అయితే అక్కడో..ఎక్కడో మెరిసే ఒక చుక్క.. చిమ్మచీకట్లో వేగుచుక్క.. ఆదర్శాలు..మార్గదర్శనాలు.. బరువులు..బాధ్యతలు.. దేశభక్తి.. మన సంస్కృతిపై అనురక్తి..!

బానిస పంథాలను తలవంచి అనుకరించరు.. పోనీ అని అన్యాయపు పోకడలు సహించరు.. వారికి జాతి ఆహ్వానం.. వారికే జాతి వందనం..!

సురేష్..9948546286

# ప్రతి ఇంటా తిరంగా జెండా ఎగరాలి

**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ లో భాగంగా హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రారంభించిన నేపథ్యంలో ప్రతి ఇంటిపై తిరంగా జెండా ఎగరేయాలని బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కదుల్ల శ్రీనివాస్ అన్నారు. భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మంగళవారం హర్ ఘర్ తిరంగలో భాగంగా ఆయన ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ముందుగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తు చేసేందుకే మోదీ ఆదేశాల మేరకు ప్రతి ఏటా హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగరవేసి జాతీయవాదాన్ని ప్రతి ఒక్కరిలో పెంపొందించేందుకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. దేశభక్తిని చాటుకునేందుకు ప్రతీ ఒక్కరు ఆగస్టు 15న తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.



# ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** హర్ ఘర్ కి తరంగ్ కార్యక్రమం లో భాగంగా మంగళవారం అనకాపల్లి జీవీఎంసీ 80వ డివిజన్ లో కూటమి పార్టీ ఆధ్వర్యంలో ప్రతి ఇంటిపై జాతీయ జెండా ను ఎగురవేయాలని నిశ్చయిస్తూ ప్రజలందరి సమక్షంలో జండా ఎగరవేయడం జరిగింది. మరి ఈ కార్యక్రమం భారతదేశం మొత్తం ఈ మూడు రోజులు ప్రతి ఇంటిపై భారత దేశ ఔన్నత్యాన్ని చాటే విధంగా ప్రజలు దేశంపై ఉన్న అభిమానాన్ని చూపించే విధంగా ప్రతి ఇంటిపై జెండాలు కట్టే విధంగా భారతీయ జనతా పార్టీ ప్రజలతో మమేకమై ఈ కార్యక్రమం చేపట్టింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ డివిజన్ అధ్యక్షులు బిజెపి డివిజన్ అధ్యక్షులు మరియు పట్టణ అధ్యక్షులు మారిశెట్టి భాస్కరరావు, తెలుగుదేశం డివిజన్ ఇంచార్జ్ బొడ్డేడ జోగినాయుడు,బొడ్డేడ మురళి రమణ, శ్రీనివాసు మల్లేశ్వరరావు, ఇతర సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# భీమిలిలో ఘుర్ ఘుర్ తిరంగా

## 150 అడుగుల జాతీయ జెండా ప్రదర్శన




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, స్వామి వివేకానంద స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో భీమిలి లో మంగళవారం ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమం జరిగింది.వందలాదిమంది విద్యార్థులు 150 అడుగుల జాతీయ జెండాను ప్రదర్శిస్తూ చిన్న బజారు, గంట స్థంభం, సాగర తీర ప్రాంతం తదితర ప్రాంతాలలో తిరంగా ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భం గా విద్యార్థులు దేశభక్తి గీతాలు,జాతీయ భావాలతో నినాదాలు చేసారు.కార్యక్రమం లో నిర్వాహకులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి రమణ, స్వామి వివేకానంద స్వచ్ఛందా సేవ సంస్థ అధ్యక్షులు సూరాడ అప్పారావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డాక్టర్ వి జానకి, మండల విద్యాశాఖాధికారిణి శివరాణి, భీమిలి సిఐ రమేష్, జూనియర్ కళాశాల సూర్య ప్రకాష్ ప్రిన్సిపాల్, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, పాఠశాల పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాంగం

బుధవారం 14 -08-2024
క్రోధి నామ సంవత్సరము
దక్షిణాయణం, వర్షరుతువు
శ్రావణ మాసం

| | |
|---|---|
| తిథి | : శు. దశమి తె. 05.50 |
| నక్షత్రం | : అనూరాధ ఉ. 09.00 |
| వర్జ్యం | : ప. 02.50 ల 04.29 |

# విద్యార్థులకు ఉత్తీర్ణత సర్టిఫికేట్‌ల అందజేత



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఆదర్శ హిందీ ప్రేమీ మండలి కార్యాలయంలో హిందీ పరీక్షల్లో కృతార్థులు అయిన విద్యార్థులకు హిందీ సర్టిఫికెట్లు అందజేసే కార్యక్రమం జరిగింది. 2023 అక్టోబర్, 2024 ఫిబ్రవరి లో హిందీ పరీక్షలు అయిన ప్రాథమిక, మాధ్యమ, రాష్ట్ర భాష ప్రవేశిక తదితర హిందీ పరీక్షలకు హాజరై కృతార్థులు అయిన వారికి మండలి గౌరవాధ్యక్షులు గంటా నూకరాజు సర్టిఫికెట్లను అందజేశారు. కార్యక్రమంలో మండలి వ్యవస్థాపక అధ్యక్షులు కె ఎస్ ఆర్ కృష్ణరావు తదితరులు పాల్గొన్నారు.

# రియల్ మీ ప్రపంచాన్ని తొందరగా చార్జ్ చేసే ఆధునికత తో 320డబ్ల్యు సూపర్ సోనిక్ చార్జ్ తో ముందుకు తీసుకొని వెళ్తుంది మరియు 4-నిమిషాల శక్తి ని ఒక "అద్భుతంగా" మారుస్తుంది




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రియల్ మీ అనేది భారత యువత లో అత్యంత పేరు గాంచిన అత్యుత్తమ బ్రాండ్. ఈరోజు రియల్ మీ తన తరువాత తరం 320డబ్ల్యూ ఛార్జింగ్ టెక్నాలజీ ని పరిశ్రమ లో ప్రమాణాలకు అనుగుణంగా మరలా నిర్వచించింది. 320డబ్ల్యూ సూపర్ సోనిక్ చార్జ్ శక్తి, భద్రత మరియు తొందర చార్జ్ చసే టెక్నాలజీ ని తీసుకొని వస్తుంది మరియు అది పరిశ్రమ లో వినియోగదరుల అనుభవాలను కొత్త ఎత్తులకు తీసుకొని వెళ్తుంది.

ఎక్కడా చూడని 320డబ్ల్యూ సూపర్ సోనిక్ చార్జ్ ని మాత్రమే కాకుండా రియల్ మీ దాని "నంబర్ సిరీస్" - రియల్ మీ 13 సిరీస్ 5 జి తో పాటు కొత్త ఎడిషన్ ని లాంచ్ చేస్తుంది. రియల్ మీ కొత్త నంబర్ సిరీస్ ' పనితీరు' మీద ఎక్కువ దృష్టి పెడతాయని నొక్కి చెబుతుంది. ఈ గొప్ప మార్పిడి వారి స్మార్ట్ఫోన్ ల నుంచి వివిధ సమర్థ్యాలను కోరుకునే వారికి, ఆటల అనుభవాలను అందించే వారికి మరియు పూర్తి సమాధానాలను అందించే వారికి మారుతున్న అవసరాలకు తగ్గట్టు వారిని అన్ని విధాలుగా సంతృప్తి పరుస్తుంది.

ఒక నాలుగు నిమిషాల అద్భుతం : ఛార్జింగ్ అనుభవాలను తిరగరాస్తుంది.

320డబ్ల్యూ సూపర్ సోనిక్ చార్జ్ రియల్ మీ యొక్క ఇంకొక తిరుగులేని తొందరగా చార్జ్ చేసే సామర్థ్యాన్ని అందిస్తుంది మరియు అది బ్రాండ్ యొక్క పరిచయాన్ని ఎక్కడా లేని విధంగా 240డబ్ల్యూ లతో రియల్ మీ జి టి 3 ని 2023 ఫిబ్రవరీ లో లాంచ్ చేయనుంది.

# చిరంజీవి 69వ జన్మదిన వారోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే రమేష్ బాబు



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** లంకెలపాలెం చిరంజీవి అభిమాన సంఘం ఆధ్వర్యంలో ఈనెల 22వ తారీకు మెగాస్టార్ చిరంజీవి జన్మదిన సందర్భంగా ముందుగా వారం రోజులు పాటు నిర్వహిస్తున్న మెగాస్టార్ చిరంజీవి 69వ జన్మదిన వారోత్సవాల పోస్టర్ ను మంగళవారం పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు చేతుల మీదగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చిరంజీవి అభిమాన సంఘం నాయకుడు మడక రమేష్ నాయుడు మాట్లాడుతూ చిరంజీవి జన్మదిన సందర్భంగా వారం రోజులు పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. 16వ తారీకు నుండి 22వ తారీకు వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించి చివరి రోజు జన్మదిన సందర్భంగా పంచకర్ల రమేష్ బాబు చేతులమీదుగా లంకెలపాలెం జంక్షన్లో వద్ద కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గొల్లవిల్లి శ్రీనివాసరావు, కె. వాసుదేవరావు, బంతి కోరు గోవిందరాజు, రాఘవాపురపు శ్రీనివాస్ కుమార్, ముమ్మని శ్రీనివాసరావు, బంతి కోరు పెంటారావు, గొల్లవిల్లి నానాజీ, బొండా అచ్చిరాజు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథి గా మంత్రి కొండపల్లి

**విజయనగరం:** ఆగస్టు 15 న పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ఎం.ఎస్.ఎం.ఈ, సెర్ప్ మరియు ఎన్.ఆర్.ఐ వ్యవహారాల శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు హాజరు కానున్నారని ఆ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ ఒక ప్రకటన లో తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు పెరేడ్ గ్రౌండ్స్ లో జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అనంతరం మంత్రి వారి సందేశాన్ని అందిస్తారని, శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించి, ఉత్తమ సేవలను అందించిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందించే కార్యక్రమంలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు.

# ఏపీలోని 67 శాతం జనరల్ జెడ్‌లు తమ కలలను సాకారం చేసుకోవడానికి సోషల్ మీడియా ద్వారా ప్రేరణ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వివో గ్రూప్ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ ఐక్యూ.. కలలు, కెరీర్, ఆకాంక్షలపై జెన్ జెడ్ లక్షణాలు, ధోరణులపై సైబర్ మీడియా రీసెర్చ్ (సీఎంఆర్)తో ది ఐక్యూ క్వెస్ట్ రిపోర్ట్ 2024ను విడుదల చేసింది. ఈ నివేదిక అంతులేని ఆశావాద, కలలు, అభిరుచి ప్రయాణాన్ని ఆవిష్కరిస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా అతిపెద్దది. ఇది 20-24 సంవత్సరాల మధ్య గల 6,700 మందిని, ఏడు దేశాలు.. అవి భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, యునైటెడ్ కింగ్‌డమ్, బ్రెజిల్, మలేషియా, థాయిలాండ్, ఇండోనేషియా నుంచి అంతర్దృష్టులను పొందుపరుస్తుంది. ఈ నివేదిక మూడు విస్తృత రంగాలను కవర్ చేస్తుంది. జెన్ జెడ్ విజయం అంటే ఏమిటి అనే వివిధ అంశాలను పరిశీలిస్తూ.. నివేదిక క్వాంటిటేటివ్ మెట్రిక్- క్వెస్ట్ ఇండెక్స్ లేదా "క్యూఐ" ద్వారా క్వెస్టర్స్ డ్రైవ్, అభిరుచి, ఆశయాన్ని డీకోడ్ చేస్తుంది. ఫలితాలు భారతదేశం క్యూఐని 9.1గా చూపాయి. తర్వాత మలేషియా 8.7 క్యూఐతో థాయిలాండ్, యూఎస్ఏలో 8.2 QIతో, ఇండోనేషియా 8.1 క్యూఐతో, యునైటెడ్ కింగ్‌డమ్ 8 క్యూఐతో, బ్రెజిల్ 7.8 క్యూఐతో ఉన్నాయి.

ఆంధ్రప్రదేశ్‌లోని 67 శాతం జెన్ జెడ్ లు తమ కలలను సాకారం చేసుకోవడానికి సోషల్ మీడియా ద్వారా స్ఫూర్తి పొందారు. 45 శాతం జెన్ జెడ్ వారి కలలను చేరుకోవడానికి మరిన్ని నిధులు కావాలి. 51 శాతం మందికి అవకాశాలు లేకపోవడమే ప్రధాన అడ్డంకి. జనాభాలో 48 శాతం మంది సమాచారం, వనరులకు ప్రాప్యతను సులభతరం చేయడంలో సాంకేతికత సహాయపడుతుందని భావిస్తున్నారు.

# (మొదటి పేజీ తరువాయిలు)

## వైసీపీని వదిలి కూటమిలోకి చేరేందుకు అనేకమంది సిద్ధంగా ఉన్నారు : వంగలపూడి అనిత

తీసుకున్నారు. విశాఖ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం లేదు. కూటమి ప్రభుత్వం విలువలకు ప్రాధాన్యత ఇస్తుంది. జగన్ అధికారంలో వున్నప్పుడు ప్రతిపక్షాల గొంతు నొక్కారు. సంఖ్య తక్కువగా ఉందని పెద్దల సభనే రద్దు చేద్దామని ఆలోచన చేసిన వ్యక్తి జగన్. మేము పోటీ చేస్తే సునాయాసంగా గెలుస్తాం. అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా ప్రజలు చేశారు. పెద్దల సభలో అయినా వైసీపీ వాళ్ళు సక్రమంగా వ్యవహరించాలి.

## మాజీ ప్రధాని షేక్ హసీనాపై హత్య కేసు

హసీనాతో పాటు ఆమె పార్టీ అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి ఒబైదుల్ ఖాదర్, మాజీ హోం మంత్రి అసదుజ్జమాన్ ఖాన్ ఖమల్, మాజీ ఐజి ఆఫ్ పోలీస్ చౌదరి అబ్దుల్లా అల్ మామున్‌ల పేర్లు ఉన్నాయి. పలువురు పోలీస్ ఉన్నతాధికారులు, ప్రభుత్వ అధికారులు కూడా నిందితులుగా ఉన్నారని మీడియా తెలిపింది.

ఆగస్టు 5న హసీనా ప్రభుత్వం పతనం తర్వాత దేశవ్యాప్తంగా చెలరేగిన హింసాత్మక ఘటనల్లో 230 మందికి పైగా మరణించారు. జులై మధ్యలో రిజర్వేషన్లకు వ్యతిరేక నిరసనలు ప్రారంభమైనప్పటి నుండి మృతుల సంఖ్య 560కి చేరుకుంది.

## అపోహలు విడనాడి అవయవదానంకు ముందుకురావాలి

భవిష్యత్తులో అధునాతన వైద్యం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని, తద్వారా మరింత మెరుగైన వైద్యం అందించి, మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం ఎక్కువ మంది దాతల నుంచి అవయవాలను సేకరించిన కిమ్స్ ఐకాన్, కేర్ ఆసుపత్రి యాజమాన్యాలను, బ్రెయిన్ డెడ్ అయి అవయవాలను దానం చేసిన విపిన్ మెహతా, సిహెచ్.భవాని, ఆర్.రామలక్ష్మి, కె.పవన్ కుమార్, వి.శ్రీనివాస రావు, ఎస్.లలిత కుటుంబ సభ్యులను జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్, రాష్ట్ర జీవన్ దాన్ సమన్వయ కర్త డా. కె. రాంబాబులతో కలిసి కలెక్టర్ ఘనంగా సత్కరించారు.

జీవిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్ మాట్లాడుతూ అవయవదానం పట్ల ప్రజల్లో అవగాహనా కల్పించాలని అన్నారు. ఇందుకోసం వివిధ రకాల ర్యాలీలు, క్యాంపులు, అవగాహనా సదస్సులు నిర్వహించాలని సూచించారు. తద్వారా ఎక్కువ మంది అవయవ దానంకు ముందుకు వస్తారని, దానితో మరి కొందరి జీవితాల్లోకి వెలుగులు తీసుకురావచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. కొన్ని ప్రాంతాల్లో అవయవాల పేరిట ప్రజలను మోసాలు చేస్తున్నారని, అటువంటివి నమ్మవద్దని హితవు పలికారు. ప్రభుత్వ నియమ నిబంధనలు, మార్గదర్శకాల మేర అవయవాలను ఇతరులకు అమర్చడం జరుగుతుందని తెలిపారు.

రాష్ట్ర జీవన్ దాన్ సమన్వయ కర్త, విమ్స్ డైరక్టర్ డా. కె.రాంబాబు మాట్లాడుతూ ఇది ఒక అవగాహనా సదస్సు అని అన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి సేకరించిన అవయవాలతో 8 మంది జీవితాల్లో వెలుగులు వస్తాయన్నారు. రాష్ట్రంలో 3వేలకు పైచిలుకు అవయవదానం కోసం నిరీక్షిస్తున్నారని తెలిపారు. విశాఖలో గత 15 రోజుల నుంచి అవయవ దానంపై అవగాహనా కార్యక్రమాలను చేపడుతున్నట్లు చెప్పారు. దాతల సహకారంతో ఈ ఏడాదిలో 136 మందికి అవయవాలను అమర్చామని, ఇది మంచి శుభ పరిణామమని పేర్కొన్నారు.అవయవదానంకు కుటుంబసభ్యులందరి అనుమతి తప్పనిసరి అని తెలిపారు. ధనిక, బీద వంటి తారతమ్యం లేకుండా తొలి ప్రాధాన్యతను బట్టి అవయవాలను ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ప్రజలు దీన్ని గుర్తించి అవయవదానం కొరకు ముందుకురావాలని పిలుపు నిచ్చారు.

ఈ అవగాహనా కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ శివ నాగేశ్వర రెడ్డి, ప్రముఖ ఆసుపత్రుల వైద్యులు, ఎన్జిఓలు, పారా మెడికల్ సిబ్బంది, నర్సింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల్లో ఈడబ్ల్యూఎస్ కోటా సీట్ల కేటాయింపు జీవోపై హైకోర్టు స్టే

నిలుపుదల చేసేలా ఆదేశాలు ఇవ్వాలని కోరారు. పిటిషనర్ వాదనతో ఏకీభవించిన కోర్టు.. జీవోను నిలుపుదల చేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తదుపరి విచారణను న్యాయస్థానం ఆరు వారాలకు వాయిదా వేసింది.

## మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంట్లో ఏసీబీ సోదాలు.. కీలక పత్రాలు స్వాధీనం

వచ్చాయి. ఈ కేసు నిందితుల్లో జోగి రమేష్ కుటుంబసభ్యులు, ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నట్లు తెలుస్తోంది. ఏ1, ఏ2గా ఉన్న జోగి రమేష్ కుటుంబసభ్యులు ఉన్నారు. జోగి రమేష్ కుటుంబ సభ్యులతో పాటు మొత్తం 9మందిపై సీఐడీ కేసులు నమోదు చేసింది. విజయవాడ రూరల్ అంబాపురంలో సర్వే నెంబర్లు మార్చేసి, అగ్రిగోల్డ్ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్నారని ఆరోపణలు వచ్చాయి. ఈ కేసులో ఇప్పటికే పలువురు అధికారులు సస్పెన్షన్ వేటుకు గురయ్యారు.

విశాఖ సమాచారమ్

బుధవారం 14-08-2024

## త్రివక్రం

మనసులో అనుకునేది ఒకటి!
నోటితో చెప్పేది ఒకటి!!
శరీరంతో చేసేది మరొకటి.!!!

ఈ మూడు వంకరలు తీసివేయడమే కుబ్జతనాన్ని తొలగించడం.

ఇవి పోయి ఏకత్వం వచ్చేసి, ఈశ్వర స్పర్శ కలిగినవాడు అప్పటి నుంచి ఇక ఎప్పుడూ ఈశ్వర సేవే కావాలని కోరుకుంటాడు.

అంతరంగం, ఆలోచన, ప్రవర్తనల్లో ఏదో ఒకదానిలో మనుషులు ఎప్పుడూ పొట్టివారే.

ఏదో ఒక లోపం లేకుండా సాధారణంగా ఏ మనిషీ ఉండడు. అలాంటి మరుగుజ్జుతనాన్ని కుబ్జత్వం అంటారు.

ఆధ్యాత్మికత, జ్ఞానవృద్ధి, గురుకృప, భగవదనుగ్రహం తదితరాల ఆలంబనతో మనిషి వాటిని దాటి త్రివిక్రముడవుతాడు. వాటిలో ఏది కావాలన్నా తపన, తాదాత్మ్యత, నిర్మల భక్తి, నిబద్ధత కలిగిఉండాలి. ఈ విషయాన్ని వివరించేదే భాగవతంలోని 'కుబ్జ' కథ.

కపటబుద్ధితో ధనుర్యాగానికి బలరామ కృష్ణులను ఆహ్వానించాడు కంసుడు. మధురకు బయలుదేరారు అన్నదమ్ములు.

దారిలో వారికి ఒక దివ్యాంగురాలు ఎదురైంది. ఆమెకు కృష్ణుణ్ని నఖశిఖ పర్యంతం చూడాలని కోరిక. ఆయన మనోహరమైన చిరునవ్వులొలికే మోమును చూడాలని, వీలైతే తాను సిద్ధం చేసిన శ్రీగంధాన్ని ఆయన మేనుకు అద్ది ఆ మోహనరూపాన్ని చూడాలని కోరిక. కానీ శరీరం సహకరించని పరిస్థితి ఆమెది. అదీకాక ఆమె కంసుడికి దాసి.

ఆశ నిరాశల మధ్య ఊగిసలాడుతూ కృష్ణుడు వచ్చే దారిలో కనీ కనిపించకుండా తచ్చాడుతోంది. గమనించిన కృష్ణుడు ఆమె మీద జాలిపడ్డాడు. కరుణా సముద్రుడయ్యాడు. 'సుందరీ' అని సంబోధించాడు.

ఆ పిలుపు విన్న ఆమె ఆశ్చర్యపోయింది.

కళ్ల వెంట అశ్రుధారలు కారుతుండగా%గద్గద స్వరంతో 'స్వామీ! నువ్వు కూడా నన్ను హేళన చేస్తున్నావా?' అని అడిగింది.

'నేను గంధపు చెక్కలమీద గంధం తీసి, పరిమళ ద్రవ్యాలు అద్ది కంసమహారాజుకు ఇస్తూ ఉంటాను. అసలు అందం అంటే ఏమిటో ఇవాళ నీలో చూశాను. నీవు ఈ గంధాన్ని రాసుకుంటే ఈ గంధానికే అందం వస్తుంది. ఈశ్వరా, కొద్దిగా

ఈ గంధం రాసుకుంటావా? నువ్వు నన్ను పిలిచిన పిలుపుతో వచ్చిన ధైర్యంతో ఇలా అడుగుతున్నాను' అంది.

ఆమె కోరికను మన్నించాడు కృష్ణుడు. ప్రతిగా ఆమె పాదాలను తన కుడిపాదంతో తొక్కి, తనచేతి రెండు వేళ్లను కుబ్జ గడ్డం కింద పెట్టి పైకి ఎత్తాడు. ఆ చర్యతో ఆమె వంకరలు తొలగిపోయి సౌందర్యరాశిగా మారిపోయింది.

అప్పుడు ఆమె కృష్ణుడితో 'నాకు ఇంత సౌందర్యాన్నిచ్చావు. నేను నీకు ఇచ్చే ఆనంద సౌఖ్యాలను అనుభవించి నన్ను తరింపజెయ్యి. అందుకోసం నీవు ఒకసారి మా ఇంటికి రా' అని అడుగుతూ ఆయన ఉత్తరీయం పట్టుకొని లాగింది.

అప్పుడు కృష్ణపరమాత్మ 'నేను పాంథుడిని. ఎప్పుడైనా, ఎక్కడికైనా వెళ్ళగలను. కాబట్టి తప్పకుండా నేను మీ ఇంటికి వస్తాను. కాని ఇప్పుడు కాదు. కంస సంహారం అయిన తరవాత' అన్నాడు.

త్రివక్రకు తన వంకరలు పోగానే ఆవిడ ఈశ్వరుడి కైంకర్యం (సేవ) చేయాలని కలిగిన కోరికతోనే అలా అడిగింది. అందుకోసం తన ఇంటికి రమ్మంటోంది.

పరమాత్మ కంసవధ అయిన తరవాత వస్తానంటున్నాడు. అంటే అజ్ఞాన సంహారం పూర్తయిపోవాలి. ఇంకా నీలో అజ్ఞానం ఏమైనా మిగిలిఉంటే అది సమసిపోవాలి' అని ఆ మాటకు అర్థం.

ఆయన 'నేను పాంథుడిని' అనడంలోనూ అంతరార్థముంది. పాంథుడు (బాటసారి) అంటే ఇల్లులేని వాడని అర్థం. దాని భావం 'ఆత్మ స్వరూపుణ్ని' అని. ఆత్మకు ఇల్లేమిటి? అది అంతటా పరివ్యాప్తమై ఉంటుంది. అది అప్పుడప్పుడు ఏదో ఒక ఇంట్లోకి (శరీరంలోకి) వచ్చి వెళ్ళిపోతూ ఉంటుంది అని భావం.

ఆ ఆత్మ స్వరూపుడితో తాదాత్మ్యం చెందాలంటే మానసిక వికృతి పోవాలి. ఇక్కడ జరిగింది అదే. కుబ్జ సౌందర్యవతిగా మారడం అంటే పరమాత్మ సంపర్కంతో మానవాళి స్వస్వరూపాన్ని పొందడమేనని ఇందులోని అంతరార్థం.

## స్థానిక సమస్యల పరిష్కార దిశగా వార్డు పర్యటన : 80వ వార్డు అధ్యక్షులు జోగినాయుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.ఎస్.ఎం.కె.జోగినాయుడు ఆధ్వర్యంలో జివిఎంసి 80వ వార్డు కూటమి నాయకులు పాత మునిసిపల్ 22వ వార్డు వేలం వీధి,విల్లూరి అక్కయ్య నాయుడు గారి వీధి,కాంచెట్టు ప్రాంతాలలో పర్యటించి స్థానిక సమస్యలు కూటమి నాయకులు ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన సమస్యగా చినరామస్వామి కోవెల నుండి కాంచెట్టుకు వెళ్లే కల్వర్టు పూర్తిగా పాడైందని, రోడ్డు కూడా బాగా అయిపోవడం వల్ల వర్షం వచ్చినప్పుడు వరుసపనీరు రోడ్డుమీద ప్రవహిస్తున్నదని మా వీధికి కల్వర్టు రోడ్లు వేయించవలసిందిగా జోగి నాయుడుని అక్కడ ప్రజలు కోరారు. వేలం వీధిలో వీధి దీపాములు,చేతి బోరు, కాలువల సమస్యను అక్కడ ప్రజలు జోగినాయుడు కి వివరించారు. జోగి నాయుడు మాట్లాడుతూ ఇటీవల జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఇంటింటా ప్రచారం కార్యక్రమంలో ఎన్నికలలో ఇచ్చిన హామీ బాబు సూపర్ సిక్స్ లో వచ్చే సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు వివరించి మీకు వార్డులలో ఏ సమస్య వచ్చినా మేము ఉన్నామని వాళ్లకు భరోసా ఇచ్చి ఓట్లు వేయమని అడగడం జరిగిందని దాన్ని నమ్మిన ప్రజలు విశ్వాసంతో కూటమి అభ్యర్థులకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినందుకు 80వ వార్డు ప్రజలకు ధన్యవాదములు తెలియజేసుకుంటున్నామని ఇచ్చిన మాట ప్రకారం వార్డులలో ప్రధాన సమస్యలు తెలుసుకుని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ, ఎంపీ సీఎం రమేష్, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ, టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వర్ రావు, దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం అయ్యేలా చేసే బాధ్యత మా కూటమి నాయకులుదని చంద్రబాబు నాయుడు,పవన్ కళ్యాణ్ ఎన్నికల ముందు ఇచ్చిన బాబు సూపర్ సిక్స్ సంక్షేమ పథకంలో భాగంగా ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అన్న క్యాంటీన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం పథకాలు ఆరోజు ప్రారంభమవుతున్నాయని త్వరలోనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు నమోదు కార్యక్రమం జరుగుతుందని వార్డు ప్రజలకు జోగినాయుడు వివరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి అధ్యక్షులు మారిశెట్టి భాస్కరరావు పాత మున్సిపల్ వార్డు అధ్యక్షులు విల్లూరి రమణబాబు,బొడ్డేడ మురళి బుద్ధ శ్రీనివాసరావు కర్రి మల్లేశ్వరరావు కాండ్రేగుల రాజు బొడ్డేడ శ్రీనివాసరావు దూలం ప్రసాద్ బుద్ధ ఈశ్వరరావు పెంటకోట చంద్రావు బివిఎస్ అప్పారావు పెంటకోట మధు బుద్ధ విశ్వనాథ్ బొడ్డేడ నూకరాజు మళ్ళ గణేష్ రాపేటి సంతోష్ బుద్ధ లక్ష్మి అప్పారావు సూరిశెట్టి బల్లమ్మ విల్లూరి సత్తిబాబు వేలం ప్రసాద్ పాల్గొన్నారు.

## సాంప్రదాయబద్ధంగా గ్రామ దేవతల పండుగ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** సింహగిరి కొండపై గల గ్రామ దేవతలు శ్రీ ఉమామహేశ్వరి పాదాలమ్మ, బంగారమ్మ అమ్మవార్ల పండగ మహోత్సవం మంగళవారం పులి వేషాలు తీన్మార్ డబ్బులు నాద స్వరాల తో సంప్రదాయ బద్ధంగా జరిగింది. సింహాచలం దేవస్థానం ఈవో శ్రీనివాసమూర్తి దంపతులు సహాయ కార్యనిర్వహణాధికారి ఎస్ ఆనంద్ కుమార్ పర్యవేక్షణ అధికారి పిల్లా శ్రీనివాసరావు ఏఈ హరి పిఆర్ఓ నాయుడు తదితరులు అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దేవస్థానం తరపున పసుపు కుంకుమలు నూతన వస్త్రాలు అమ్మవారికి ఆలయ ఈవో శ్రీనివాస్ మూర్తి దంపతులు సమర్పించారు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సాయంత్రం అమ్మవారి అనుపు మహోత్సవం వైభవో పేతంగా జరుగును పండగను పురస్కరించుకొని మధ్యాహ్నం మూడు గంటల నుంచి అప్పన్న స్వామి దర్శనాలు నిలుపుదల చేశారు.

## రెవిన్యూ సదస్సులను విజయవంతం చేయాలి



**విజయనగరం:** గ్రామ స్థాయి లో భూములకు సంబంధించిన అన్ని సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశ్యంతోనే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులను నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ డా.బి.అర్.అంబేద్కర్ తెలిపారు. ఈ నెల 16 నుండి సెప్టెంబర్ 30 వరకు 45 రోజుల పాటు ప్రతి రెవిన్యూ గ్రామం లో ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, అందు కోసం గ్రామాల వారీగా షెడ్యూల్ తయారు చేయడం జరుగుతుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని రెవిన్యూ సదస్సులను జయ ప్రదం చేయాలనీ కలెక్టర్ తెలిపారు. ఈ నెల 15 న జిల్లాలో జిల్లాకు చెందిన మంత్రి కొండపల్లి శ్రీనివాస రావు లాంచనంగా ప్రారంభిస్తారని తెలిపారు. మంగళవారం కలెక్టర్ తన ఛాంబర్ లో శాసన సభ్యులు, రెవిన్యూ అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, వక్ఫ్, దేవాదాయ, అటవీ, సర్వే అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ సదస్సుల నిర్వహణ పై ముందుగా ప్రజల్లో అవగాహన కలిగించాలని, రెవిన్యూ కు సంబంధించి 5 రకాల సమస్యల పై వినతులను స్వీకరించడం జరుగుతుందని, ప్రతి వినతికి రసీదు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. 5 రకాల సమస్యలకు 5 వేర్వేరు రిజిస్టర్లను నిర్వహించాలని, వచ్చే ప్రతి దరఖాస్తును మండల బృందాలు క్షున్నంగా పరిశీలించాలని తెలిపారు. గ్రామ సభ కు రెండు రోజుల ముందే గ్రామం లోని భూముల వివరాలతో కూడిన మ్యాప్ లను గ్రామ సచివాలయం, ఇతర గ్రామ స్థాయి కార్యాలయాల వద్ద డిస్ప్లే చేయాలనీ సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో రెవిన్యూ సదస్సుల పై కరపత్రాలను కూడా పంపిణీ చేయాలనీ సూచించారు. 45 రోజుల పాటు తీసుకున్న వినతులన్నిటినీ పరిష్కరించడానికి మరో 45 రోజుల గడువు ఉంటుందని , 90 రోజుల తర్వాత గ్రామాల్లో ఇక ఎలాంటి రెవిన్యూ సమస్యలు ఉండకూడదని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఎం ఎల్ ఏ లు, ఎం ఎల్ సి లు, తదితర ప్రజా ప్రతినిధులు కనీసం ఒక్క రోజైనా పాల్గొనాలని, అలాగే భూ సమస్యల పై పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల సభ్యులు కూడా పాల్గొనాలని తెలిపారు.

ఈ సమావేశం లో ఎస్.కోట శాసన సభ్యులు కోళ్ళ లలిత కుమారి, రాజాం శాసన సభ్యులు కోండ్రు మురళీ , డి.ఆర్.ఓ అనిత, ఆర్.డి.ఓ లు సూర్య కళ , సాయి శ్రీ, శాంతి , అదనపు ఎస్.పి అసమా ఫరీన్ , జిల్లా రిజిస్ట్రార్ కుమారి, సర్వే ఏ.డి. త్రివిక్రమ రావు, దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్, వక్ఫ్ బోర్డు ప్రతినిధులు, స్వచ్ఛన సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## దేశభక్తి గీతాల పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 'ఆర్. సి.మిషన్ స్కూల్ క్లాస్-8 విద్యార్థులకు దేశభక్తి గీతాల పోటీలు నిర్వహించారు.

వడ్తాల్, నదియాడ్, గుజరాత్ మంగళవారం 8వ తరగతిలో దేశ భక్తి పాట నిర్వహించబడింది. పాఠశాల ప్రిన్సిపాల్ అనికేత్ దాభి హాజరయ్యారు. నిర్ణయాత్మక పాత్ర పోషించారు. దేశభక్తి గీతాలు మన మనోధైర్యాన్ని పెంపొందించడంలో మరియు దేశభక్తి భావాన్ని మేల్కొల్పడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. పాటల పోటీలో మొత్తం పన్నెండు మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రియాంశీ పర్మార్, యశ్ పర్మార్ ప్రథమ స్థానంలో నిలవగా, శ్రియ పర్మార్, పతకంగసియా ద్వితీయ స్థానంలో, పంకజ్ పర్మార్ తృతీయ స్థానంలో నిలువగా, క్లాస్ టీచర్ డాక్టర్ శైలేష్ వానియా షైలను పూల గుత్తితో సత్కరించారు. సర్టిఫికేట్ మేనేజర్ రెవ. తండ్రి రుమాల్డో యొక్క కమలం నుండి నైవేద్యాన్ని ఆగస్టు 15న సిద్ధ్ వాఘేలా విజయవంతంగా నిర్వహిస్తారు.

## 117 జిఓ ను రద్దుచేయాలి - ఉపాధ్యాయ సంఘాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** అసంబద్ధ పని సర్దుబాటు కు మూలం అయిన 117 జిఓ ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేసారు. ఈ మేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయం కు అనుబంధం గా ఉన్న మండల విద్యా శాఖ కార్యాలయం వద్ద నాయకులు, ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ 117 ను రద్దు చేస్తామని చెప్పారని కాని అలా జరగక పోవడం వల్ల ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని విభాగలను కలిపి మొత్తం పని సర్దుబాటులో భాగం గా మిగులు ఉపాధ్యాయులను అసంబద్ధ పని సర్దుబాటుకు గురి చేస్తున్నారని వారు ఆరోపించారు. పాత జిఓ 53 ప్రకారం ఉపాధ్యాయులకు పని సర్దుబాటు చేయాలని వారు డిమాండ్ చేసారు.70 శాతం పైబడి అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులను పని సర్దుబాటునుండి మినహాయింపు చేయాలని, 2025ఏప్రిల్ 30 లోపు ఉద్యోగం విరమణ చేయనున్న ఉపాధ్యాయులను పని సర్దుబాటు నుండి మినహాయించాలని, పని సర్దుబాటు, మండల, డివిజన్ స్థాయికే పరిమితం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ధర్నా లో పిఆర్ టి యు, ఏపిటిఎఫ్, యుటిఎఫ్, ఎంటి ఎఫ్ ( భీమిలి యూనిట్) కు చెందిన నాయకులు దాలయ్య బాబు, కె సన్యాసి నాయుడు, అప్పలరాజు, రమాదేవి, రమణా రావు, మోహన్, ప్రసాద్, అమరనాథ్ రాంబాబు రాజు, పైడి రాజు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ లో వసతుల లేమిపై సుమోటాగా స్వీకరిస్తున్నాం

### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అన్నవరం బీసీ బాలికల వసతి గృహంలో విద్యార్థులకు ప్రభుత్వం సూచించిన విధంగా మెనూ ప్రకారం శుచి,శుభ్రతలతో భోజనం పెట్టకపోవడం,మౌలిక సదుపాయాల లేమిపై సోమవారం వివిధ దిన పత్రికల్లో ప్రచురితమైన వార్తలకు సీరియస్ గా తీసుకుని అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సుమోటోగా స్వీకరిస్తున్నట్టు కమిషన్ సభ్యులు గొండు సీతారాం తెలిపారు.

విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యవహారంలో హాస్టల్ సిబ్బంది విద్యార్థులను వేధింపులకు గురిచేస్తున్నారా,మరుగు దొడ్లు,ఇతర సదుపాయాలపైనా,బాలల హక్కుల ఉల్లంఘనలకు పాల్పడుతున్నారా తదితర అంశాలపై సమగ్రంగా విచారణ జరిపి సాంఘిక సంక్షేమ శాఖాధికారులు,జిల్లా ఉన్నతాధికారులు త్వరిత గతిన తమకు నివేదిక అందించాలని ఆదేశాలు జారీ చేసినట్టు తెలిపారు,నివేదికలో పొందుపర్చిన అంశాల ఆధారంగా అధికారులు,సిబ్బందిపై చర్యలకు అంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నట్టు సీతారాం తెలిపారు.

## ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు

ఖైరతాబాద్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత దానం నాగేందర్‌పై హైదరాబాద్‌లో కేసు నమోదైంది. ఆక్రమణదారులను కావాలని రెచ్చగొట్టారనే ఆరోపణలపై ఆయన మీద జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

గత శనివారం జూబ్లీహిల్స్ డివిజన్‌లోని నందగిరిహిల్స్ గురుబ్రహ్మనగర్‌లో స్థానికులను రెచ్చగొట్టారని, దీంతో వారు... ఆయన సమక్షంలోనే పార్క్ గోడను కూలగొట్టారని జీహెచ్ఎంసీ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యేతో పాటు ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో కోరారు. దీంతో దానంతో పాటు మరికొందరిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

## పేదలకు వైద్యాన్ని దూరం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ ఆసుపత్రులన్ని ప్రైవేట్ భాగస్వామ్యంతో అభివృద్ధి చేస్తామని తెలియజేశారు. దీనికి ముద్దుగా ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం (పిపిపి) అని పేరు పెట్టారు. ప్రతి నియోజకవర్గంలో ఆసుపత్రుల నిర్మాణం చేస్తామని హితబోధించారు. ఇప్పటికే ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఆసుపత్రులను సక్రమంగా నడపకలేకపోతున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మందులు అందుబాటులో లేక రోగులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, వైరల్ జ్వరాలు వస్తే రక్తపరీక్షలు చేయడానికి పరీక్ష కిట్లు లేని స్థితి వుంది. జ్వరాలతో పిల్లల దగ్గర నుండి పెద్దల వరకు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వీటిని మెరుగుపర్చాల్సింది పోయి ప్రైవేట్ వారికి అప్పగిస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసం. ఈ విధానం కాని అమల్కైతే పేదలు ఉచిత వైద్యంకు దూరమై వ్యయ ప్రయాసాలకు గుర్రై అనేక ఇబ్బందులు పడతారు.

వైద్యానికి కేటాయించాల్సిన బడ్జెట్‌ను కేటాయించకుండా టెలిమెడిషన్ పేరుతో వరల్డ్ బ్యాంకు నుండి 2300 కోట్లు నిధులు తెస్తామని, కార్పొరేట్ స్థాయిలో సేవలందిస్తామని ప్రకటించారు. పంచాయితీలకు నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల్లో బ్లీచింగ్, దోమల నివారణకు ఫాగింగ్ వంటి ప్రాథమిక చర్యలు కూడా చేయలేకపోతున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ఈ పరిస్థితి మరి అధ్వాన్నంగా వుంది. ఏజెన్సీలో ఎవరు అనారోగ్యంకు గుర్రైన డోలీ మోతలతోనే వారికి ఆసుప్రతులకు తరలిస్తున్నారు. నేటికీ ఏజెన్సీ ప్రాంతంలో వందల కొలది గ్రామాలకు రోడ్డు కన్టవిటీలేవు. దీనినితో ఫీడర్ అంబులెన్సులు కూడా వెళ్ళలేని స్థితి వుంది. ఫీడర్ అంబులెన్సులకు కూడా నిబంధనల పేరుతో నిధులు కూడా సక్రమంగా ఇవ్వడంలేదు. దీనితో ఆ సేవలు కూడా అంతంత మాత్రంగానే వుంటున్నాయి. విశాఖ కెజిహెచ్‌లో చికిత్స పొందుతూ మరణిస్తే సుదూర ప్రాంతాలకు మహాప్రస్థానం వాహనాలు ఉచితంగా దొరకడం గగనం అయిపోతుంది. క్షేత్రస్థాయి సమస్యలన్నింటిని తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం వైద్యంకు కేటాయించాల్సిన నిధులు కేటాయిస్తే మెరుగైన వైద్యం ప్రజలకు అందుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న పిపిపి ఆసుపత్రులు ప్రజలకు ఏ మేరకు ఉపయోగపడతాయో పున:పరిశీలన చేయాలని సిపిఎం పార్టీ ప్రభుత్వాన్ని కోరుతుంది అని సిపిఎం జిల్లా కార్యదర్శి కే లోక నాథం అన్నారు.

# మీ తిండిలో పౌష్టికత ఎంత వరకు ఉంది?



ప్రతి మనిషికి చాలా అవసరమైనది, అత్యంత ముఖ్యమైనది, ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో, మెరుగుపరచుకోవడంలో ఆహారానిదే కీలక పాత్ర. వ్యాయామం ఎంత చేసినప్పటికీ సరైన ఆహారం తీసుకోకపోతే అనారోగ్య సమస్యలు వస్తాయి. ఆరోగ్యం విషయానికి వస్తే చాలా మంది వైద్య నిపుణులు చెప్పే మాట తెలుపు రంగు ఆహారాలకు దూరంగా ఉండాలని. తెల్లని రంగు ఆహారాల వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల కంటే అనార్థాలే ఎక్కువ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

కొన్ని రకాల వైట్ ఫుడ్స్ తీసుకోవడం వల్ల క్యాన్సర్, రక్తపోటు, ఎముక ఆరోగ్యం క్షీణించడం, ఎక్కువ కేలరీల వల్ల బరువు పెరగడం, డయాబెటిస్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంటుంది.

**పాశ్చరైజ్డ్ ఆవు పాలు:** పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల పాలు ఎక్కువ రోజులు పాడవకుండా ఉంటాయి. కానీ పాలలోని పోషకాలు తొలగిపోతాయి. పాలలోని ఎంజైమ్‌లు, విటమిన్ ఏ, బి 12, సి లు తొలగిపోతాయి. ఈ ప్రక్రియ వల్ల హార్మోన్లు, యాంటీబయోటిక్‌లు పాలలో చేరుతాయి. పాశ్చరైజేషన్ ప్రక్రియ వల్ల పచ్చి పాలలో ఉండే ప్రయోజనకరమైన బ్యాక్టీరియా నశించిపోతుంది. సహజ ఎంజైమ్‌లను చంపుతుంది. ఫాస్ఫేటేస్‌ను నాశనం చేస్తుంది. పిల్లల్లో పెరగుదలపై ప్రభావం చూపిస్తుంది.

**రిఫైన్డ్ రైస్:** బియ్యాన్ని శుద్ధి చేసే ప్రక్రియ వల్ల బియ్యంపై ఉండే పొర తొలగిపోతుంది. దీని వల్ల బియ్యంపై ఉండే పోషకాలు తొలగిపోతాయి. రిఫైన్డ్ ప్రక్రియతో కేవలం ఎండోస్పెర్మ్ మాత్రమే మిగిలి పోతుంది. ఇందులో అధిక మొత్తంలో స్టార్చ్ ఉంటుంది. ఇది రక్తంలో చక్కెర, గ్లూకోజ్ స్థాయిలను పెంచుతుంది.

**రిఫైన్డ్ షుగర్:** చక్కెరలో అధిక మొత్తంలో కేలరీలు ఉంటాయి. చక్కెరలో పోషకాలేవీ ఉండవు. క్యాన్సర్, టైప్-2 డయాబెటిస్, బరువు పెరగడం, కాలేయ వ్యాధులు వంటి అనేక రకాల వ్యాధులకు చక్కెర దోహదం చేస్తుంది. చక్కెర ఫ్రక్టోజ్, గ్లూకోజ్‌గా మారుతుంది. ఫ్రక్టోజ్ కాలేయంలో కొవ్వుగా మారుతుంది. ఇది ఇన్సులిన్ పనితీరుపై హానికరమైన ప్రభావం చూపిస్తుంది. ఇది టైప్-2 డయాబెటిస్‌కు దారితీస్తుంది.

**రిఫైన్డ్ సాల్ట్:** ఉప్పు అధికంగా తినడం వల్ల రక్తపోటు పెరుగుతుంది. బీపీ పెరిగి గుండె సంబంధిత సమస్యలకు దారి తీస్తుంది. ఉప్పులో ఉండే అయోడిన్ శరీరానికి కావాల్సిన పోషకం. అయితే ఆ ఉప్పును శుద్ధి చేయ డం వల్ల అయోడిన్ తొలగిపోయి కేవలం ఉప్పు మాత్రమే మిగిలిపోతుంది. అలాంటి ఉప్పు తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయి.

**మైదా:** మైదా పిండిని వైట్ పాయిజన్‌గా పిలుస్తారు పోషకాహార నిపుణులు. బ్రెడ్ల తయారు చేయడంలో, ఫాస్ట్ ఫుడ్స్‌లో, ఇంకా చాలా ఉత్పత్తుల్లో మైదాను వాడతారు. గోధుమను రిఫైన్డ్ చేయడం వల్ల అందులోని ఎండోస్పెర్మ్ తొలగిపోయి కేవలం సాధారణ పిండి పదార్థం మిగిలిపోతుంది. ఇందులో ఎలాంటి పోషకాలూ ఉండవు.

# గుండెల్లో మంటే కదా అని అలక్ష్యం చేయవద్దు



చాలా మందికి గుండెల్లో మంట వచ్చినప్పుడు, అది గుండెపోటుకు లక్షణమని వారు అనుమాని స్తారు. మీకు గుండెల్లో మంట ఉన్నప్పుడు మీరు డాక్టర్‌ని కలవాలి, అది ఏదైనా తీవ్రమైనది కావచ్చు? కాబట్టి చాలా మందికి ఛాతీ నొప్పి నిజంగా గుండెపోటు యొక్క లక్షణమా అని గుర్తించడం కష్టం.

కొంతమంది గుండెల్లో మంటను నిర్లక్ష్యం చేయవచ్చు. కాబట్టి గుండెల్లో మంట మరియు ఛాతీ నొప్పి మధ్య తేడా ఏమిటి? మీరు ఎప్పుడు అప్రమత్తంగా ఉండాలో ఇక్కడ సమాచారం ఉంది.

గుండెల్లో మంట మరియు గుండెపోటు యొక్క లక్షణాలు ఎలా సమానంగా ఉంటాయి? గుండెల్లో మంట మరియు గుండెపోటు కొన్నిసార్లు ఒకే విధంగా ఉండవచ్చు. అనుభవజ్ఞుడైన వైద్యుడు కూడా మీ వైద్య చరిత్ర మరియు శారీరక పరీక్ష నుండి వ్యత్యాసాన్ని చెప్పలేరు. అందుకే ఛాతీలో నొప్పి వచ్చిందని ఆసుపత్రికి వెళ్తే గుండెపోటు వచ్చిందో లేదో డాక్టర్ చెక్ చేస్తారు.

మీకు నిరంతరం ఛాతీ నొప్పి ఉంటే మరియు అది గుండెల్లో మంట అని మీకు ఖచ్చితంగా తెలియకపోతే, వెంటనే మెడికల్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేయండి. కొన్నిసార్లు ఛాతీ నొప్పి కొంత సమయం తర్వాత తగ్గుతుంది, కానీ ఆసుపత్రికి వెళ్లకుండా ఉండకూడదు. ఎందుకంటే గుండెల్లో మంట మరియు ఛాతీ నొప్పి రెండూ కూడా కొంత సమయం తర్వాత ఆగిపోతాయి.

గుండెల్లో మంట అనేది గుండెల్లో మంట సమస్య లేదా జీర్ణ యాసిడ్ మీ అన్నవాహిక ద్వారా మింగిన ఆహారాన్ని తీసుకు వెళుతున్నప్పుడు ట్యూబ్ పైకి కదలడం వల్ల కలిగే నిజమైన నొప్పి.

**గుండెల్లో మంట యొక్క లక్షణాలు:** ఛాతీలో మంట కూడా పొత్తికడుపు పైభాగంలో ఉంటుంది. సాధారణంగా తిన్న తర్వాత లేదా పడుకున్నప్పుడు లేదా వంగి ఉన్నప్పుడు సంభవిస్తుంది. గుండెల్లో మంట మిమ్మల్ని నిద్ర నుండి మేల్కొల్పుతుంది, ముఖ్యంగా మీరు నిద్రిస్తున్నప్పుడు. ఇది సాధారణంగా యాంటాసిడ్ల ద్వారా ఉపశమనం పొందవచ్చు. మీరు నిద్రిస్తున్నప్పుడు మీ నోటిలో పుల్లని రుచి ఉండవచ్చు. మీరు మీ గొంతు వెనుక భాగంలో కొంత మంటగా కూడా అనిపించవచ్చు

గుండెల్లో మంట కంటే గుండెపోటు యొక్క లక్షణాలు ఏమిటి? గుండె పోటులో ఆకస్మిక, అణిచివేసే ఛాతీ నొప్పి మరియు శ్వాసలోపం, తరచుగా శ్రమ వల్ల కలుగుతుంది. అయితే, చాలా గుండెజబ్బులు అలా జరగవు. గుండెపోటు యొక్క సంకేతాలు మరియు లక్షణాలు వ్యక్తి నుండి వ్యక్తికి చాలా భిన్నంగా ఉంటాయి. గుండెల్లో మంట కూడా కొన్నిసార్లు గుండెపోటుకు లక్షణం కావచ్చు. గుండెపోటుకు ప్రధాన లక్షణాలు. గుండెపోటు వల్ల ఒత్తిడి, బిగుతు, ఛాతీలో నొప్పి, లేదా మీ ఛాతీ లేదా చేతుల్లో నలిగిన అనుభూతి లేదా నొప్పి మీ మెడ, దవడ లేదా వీపుకు వ్యాపించవచ్చు. వికారం, అజీర్ణం, గుండెల్లో మంట లేదా కడుపు నొప్పి, శ్వాస ఆడకపోవుట, చల్లని చెమట, అలసట, తలతిరగడం లేదా ఆకస్మికంగా తల తిరగడం పురుషులు మరియు స్త్రీలలో గుండెపోటు యొక్క సాధారణ లక్షణం ఛాతీ నొప్పి లేదా అసౌకర్యం. కానీ దవడ లేదా వెన్నునొప్పి, ఊపిరి ఆడకపోవడం మరియు వికారం లేదా వాంతులు వంటి కొన్ని లక్షణాలను పురుషుల కంటే స్త్రీలు ఎక్కువగా ఎదుర్కొంటారు. అధిక రక్తపోటు, మధుమేహం లేదా అధిక కొలెస్ట్రాల్ ఉన్నవారిలో గుండె సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి. ధూమపానం మరియు అధిక బరువు ఇతర ప్రమాద కారకాలు.

**జీర్ణ లక్షణాలు ఛాతీ నొప్పికి కారణం కాగలవా?** మీ అన్నవాహికలో కండరాల నొప్పులు గుండెపోటుకు సమానమైన ఛాతీ నొప్పికి కారణమవుతాయి. పిత్తాశయం మీద ఒత్తిడి వల్ల వచ్చే నొప్పి మీ ఛాతీకి ప్రసరిస్తుంది. పిత్తాశయ వ్యాధితో కూడా, మీరు ఎగువ మధ్య లేదా ఎగువ కుడి ఉద రంలో వికారం మరియు తీవ్రమైన, స్థిరమైన నొప్పిని గమనించవచ్చు.

గుండెల్లో మంట, ముఖ్యంగా కొవ్వుతో కూడిన భోజనం తిన్న తర్వాత, గుండెల్లో మంటను కలిగించవచ్చు మరియు నొప్పి మీ భుజాలు, మెడ లేదా చేతులకు వ్యాపిస్తుంది. మీకు ఖచ్చితంగా తెలియకపోతే, సందేహం వచ్చినప్పుడు వైద్యుడిని సంప్రదించడానికి వెనుకాడ కూడదు. ఎందుకంటే ప్రమాదం పెరగక ముందే వైద్యుడికి చూపించడం మంచిది.

# హోమ్ మేడ్ స్క్రబ్ ఉపయోగించండి



కొంత మందికి ఏ సీజన్లో అయినా సరే చర్మం పొడిగా మారుతుంది. దీనికి ప్రధాన కారణం వేడి నీరు. కానీ మీరు మీ చర్మాన్ని మృదువుగా మరియు కాంతివంతంగా ఉంచుకోవాలనుకుంటే, మీ ముఖాన్ని స్క్రబ్ చేయడం మీకు మంచి ఎంపిక. స్క్రబ్బింగ్‌మీ చర్మంలో పేరుకుపోయిన దుమ్మును శుభ్రపరుస్తుంది. అటువంటి పరిస్థితిలో, మీరు మార్కెట్ యొక్క చర్మ సంరక్షణ ఉత్పత్తులకు బదులుగా ఇంట్లో తయారుచేసిన స్క్రబ్‌ను ఉపయోగించవచ్చు.

**రోజ్ మరియు వోట్** స్క్రబ్: రోజ్ మీ జుట్టుతో పాటు చర్మాన్ని చురుకుగా మార్చడంలో సహాయపడుతుంది. శీతాకాలంలో, గులాబీ మరియు ఓట్ స్క్రబ్‌తో మీ ముఖం కోల్పోయిన మెరుపును తిరిగి పొందవచ్చు. మరియు మీరు గులాబీలా మెరిసే చర్మాన్ని కూడా పొందవచ్చు. ఓట్ మరియు రోజ్ స్క్రబ్ చేయడానికి, గులాబీ రేకులను విడగొట్టి, వాటిని బాగా రుబ్బుకోవాలి. ఇప్పుడు దానికి గ్రైండ్ చేసిన ఓట్స్ జోడించండి. ఇప్పుడు ఈ మిశ్రమానికి రోజ్ వాటర్ కలపండి. మీ రోజ్ స్క్రబ్ సిద్ధంగా ఉంది. దీన్ని మీ ముఖంపై పూయండి మరియు గులాబీ లాంటి మెరుపును పొందండి.

**బొప్పాయి మరియు పైనాపిల్ స్క్రబ్:** పండ్లతో మన సంబంధం చాలా కాలం వెనక్కి వెళుతుంది. పండ్లు మన ఆరోగ్యంతో పాటు చర్మానికి కూడా చాలా మేలు చేస్తాయి. చర్మం దుమ్ము మరియు టానింగ్‌ను తొలగించడంలో కూడా పండ్లు చాలా ఉపయోగకరంగా ఉంటాయి. మీరు మీ ముఖానికి బొప్పాయి మరియు పైనాపిల్ స్క్రబ్ కూడా సిద్ధం చేసుకోవచ్చు. దీన్ని తయారు చేసేందుకు ముందుగా బొప్పాయి, పైనాపిల్‌లను సమపాళ్లలో తీసుకుని బాగా రుబ్బుకోవాలి. దీని తరువాత, తేనెతో పాటు ఒక టేబుల్ స్పూన్ పొడి చక్కెర జోడించండి. మీ స్క్రబ్ దరఖాస్తు చేయడానికి సిద్ధంగా ఉంది. తేలికపాటి చేతులతో మీ ముఖాన్ని మసాజ్ చేయండి.

**ఓట్మీల్, కొబ్బరి మరియు పాలు:** కొబ్బరి మరియు పాలు రెండూ మీ చర్మానికి చాలా మేలు చేస్తాయి. ఇది చర్మం నుండి మురికిని తొలగించడంతో పాటు, మీ చర్మాన్ని తేమగా మార్చడంలో కూడా సహాయపడుతుంది. దీన్ని తయారు చేయడం చాలా సులభం. స్క్రబ్ చేయడానికి, ముందుగా ఒక గిన్నెలో గ్రౌండ్ వోట్మీల్ తీసుకోండి. తర్వాత దానికి కొన్ని చుక్కల కొబ్బరి నూనె, పాలు కలపండి. మీ ఫేస్ స్క్రబ్ అప్లై చేయడానికి సిద్ధంగా ఉంది. తేలికపాటి చేతులతో మీ ముఖంపై స్క్రబ్ చేయండి. మరియు కొద్దిసేపటి తర్వాత మీ ముఖాన్ని శుభ్రమైన నీటితో శుభ్రం చేసుకోండి.

**స్ట్రాబెర్రీ మరియు కలబంద స్క్రబ్:** స్ట్రాబెర్రీలు మీ చర్మానికి అంతే రుచిగా ఉంటాయి. స్ట్రాబెర్రీలు ముఖ్యంగా మొటిమల బారినపడే చర్మానికి మేలు చేస్తాయి. దీని స్క్రబ్ తయారు చేయడం కూడా చాలా సులభం. దీన్ని తయారు చేయడానికి, ఒక గిన్నెలో స్ట్రాబెర్రీలను మెత్తగా చేయాలి. ఇప్పుడు దానికి 2 టీస్పూన్ల బాదం నూనెతో పాటు 1 టేబుల్ స్పూన్ పొడి చక్కెరను జోడించండి. మీ స్క్రబ్ ఉపయోగించడానికి సిద్ధంగా ఉంది.



# ఇండోర్ మొక్కలతో దోమలకు బైబై

వర్షాకాలంలో దోమలు గణనీయంగా పెరుగుతాయి. దీనికి కారణం ఈ సీజన్‌లో గుంతల్లో నీరు నిల్వ ఉండడమే. అంతేకాదు మురికి నీరు ఒకచోట నుండి మరొక ప్రదేశానికి పారుతూనే ఉంటుంది. ఈ కారణాల వలన ఈ సీజన్‌లో దోమలు వృద్ధి చెందుతాయి. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల ముప్పు కూడా గణనీయంగా పెరుగుతుంది. కనుక వర్షాకాలంలో దోమల వృద్ధి చెందకుండా మన చుట్టూ ఉండే వాతావరణాన్ని శుభ్రపరి చేందుకు కొన్ని మొక్కలను పెంచుకో వచ్చు. ఈ మొక్కలను బాల్కనీలో లేదా, గార్డెన్‌లో పెంచుకోవడం వలన ఇంట్లోకి దోమలు రాకుండా చాలా వరకు సహాయ పడతాయి.

**వేప:** వేపను పురుగు మందుగా పరిగణిస్తారు. గత కొన్ని ఏళ్ల క్రితం వరకూ దోమలు, క్రిమికీటకాదులను తరిమి కొట్టడానికి వేప ఆకులను కాల్చి పొగబెట్టేవారు. అంతేకాదు వేపనూనెను కూడా ఉపయోగిస్తారు. ఇంట్లోకి దోమలు రాకుండా ఉండాలంటే డోర్ లేదా బాల్కనీలో వేప మొక్కను నాటండి. ఇంట్లో స్థలం సమస్య ఉంటే. ఇప్పుడు బోన్సాయ్ వంటి వేప మొక్కలు లభిస్తున్నాయి.

**నిమ్మగడ్డి:** ఈ మొక్క దోమలను తరిమికొట్టడానికి చాలా ఎఫెక్టివ్‌గా పనిచేస్తుందని నమ్మకం. ఈ నిమ్మగడ్డి నూనెను దోమల నివారణ క్రీములు, రిపెల్లెంట్ల తయారీలో కూడా ఉపయోగిస్తారు. ఈ మొక్క డెంగ్యూని వ్యాప్తి చేసే దోమల నుండి రక్షించగలదని కూడా నమ్మకం.

**రోజ్మేరీ:** ఈ మొక్కలు నర్సరీలో లభిస్తాయి. ఇంట్లో పెంచుకోవడం చాలా సులభం. ఈ మొక్కలో వచ్చే పువ్వుల వాసన ఘాటుగా ఉంటుంది. ఈ వాసనకు దోమలు పారిపోతాయి. ఈ పువ్వులు ఇంట్లో పురుగుమందుగా కూడా ఉపయోగించవచ్చు. ఇలా చేయడానికి ముందుగా పువ్వులను కొన్ని గంటలపాటు నీటిలో నానబెట్టాలి. అప్పుడు ఆ నీటిని పురుగులు రాకుండా చల్లాల్సి ఉంటుంది.

**తులసి:** ఈ మొక్కకు సనాతన హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత ఉంది. ఎక్కువమంది ఇంట్లో కనిపించే మొక్క. ఇంటి బాల్కనీ లేదా మెయిన్ డోర్ వంటి ప్రదేశాల్లో పెట్టుకోవచ్చు. ఆ స్థలాన్ని శుభ్రం చేయడంతోపాటు దోమలు ఇంట్లో రావడాన్ని నియంత్రిస్తుంది. తులసి మొక్క నుంచి వచ్చే స్మెల్ కారణంగా దోమలు ఇంటికి దూరంగా ఉంటాయి.

**క్యాట్నిప్:** పుదీనా ఆకులను పోలి ఉండే ఈ మొక్క ఎండలోనూ, నీడలోనూ బాగా పెరుగుతుంది. ఇది పురుగు మందు కంటే ఎక్కువ ప్రభావవంతమైనదిగా పరిగణించబడుతుంది. మీరు ఈ మొక్కను ఇంటి ప్రాంగణంలో, బాల్కనీలో అలాగే ఇంటి లోపల కూడా పెంచుకోవచ్చు. ఈ మొక్క దోమల నుండి మాత్రమే కాదు ఇతర కీటకాలు, సాలెపురుగుల నుండి కూడా రక్షించడంలో సహాయ పడుతుంది.

**అజెరాటం:** ఈ మొక్క క్రిమిసంహారక లక్షణాలను కలిగి ఉంటుంది. ఈ మొక్కలు లేత నీలం, తెలుపు పువ్వులను కలిగి ఉంటుంది. ఈ పువ్వుల వాసన చాలా ఘాటుగా ఉంటుంది. ఈ వాసన ప్రభావం వల్ల చుట్టుపక్కల దోమలు రావు. ఈ పువ్వులను నీటిలో నానబెట్టి, ఆ నీటిని ఇంట్లో కూడా చల్లుకోవచ్చు.

# అందరి బట్టలూ కలిపి ఉతికేస్తున్నారా?



బట్టలు ఉతకడం, ఆరబెట్టడం పెద్ద సమస్యగా మారుతుంది. అంతే కాదు వర్షాలు పడుతున్నాయంటే అంటు రోగాలు చుట్టుముడుతుంటాయి. అయితే ఇలాంటి సమయంలో మనం వేసుకునేవాటి విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. జోరు వానలు పడుతున్న సమయంలో ఉతికన బట్టలను ఆరబెట్టడం ఓ సవాలుగా మారుతుంది. ఆ తడి పట్టలను బాల్కనీలో లేదా సూర్యకాంతి, స్వచ్ఛమైన గాలి లేని ప్రదేశంలో బట్టలు ఆరబెట్టినట్లయితే చర్మం, శ్వాసకోశ సమస్యలను కలిగిస్తుంది. అటువంటి అంటు వ్యాధులు వర్షంకాలంలో మరింత పెరుగుతాయి. వర్షంలో, వీధి లేదా తడి బట్టలు నుంచి ఫంగల్ ఇన్ఫెక్షన్ ప్రమాదం ఉంది. మీ ఈ చిన్న అలవాట్లు మిమ్మల్ని అనారోగ్యానికి గురి చేస్తాయి. బట్టలు ఉతకడంతోపాటు, ఆరబెట్టడంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలుసుకోండి.

**అందరివి ఒకేసారి కాకుండా :** ఈ మధ్య ప్రతి ఇంట్లో వాషింగ్ మెషీన్లు ఉన్నాయి. అయితే అందరి బట్టలను ఒకేసారి కాకుండా విడి విడిగా ఉతకండి. దీని వల్ల ఒకరి బట్టల నుంచి మరొకరికి ఇన్ఫెక్షన్ సోకే ప్రమాదం తగ్గుతుంది. ఇలా బట్టలు ఉతకడం వల్ల క్రిములు వ్యాపించే ప్రమాదం కూడా తగ్గుతుంది.

**ఎక్కువ డిటర్జెంట్ వాడకం :** మీరు ఎక్కువ డిటర్జెంట్ ఉపయోగిస్తే అది శరీరంపై అలెర్జీ, చికాకు గురి చేసే అవకాశం ఉంది. అదే సమయంలో బట్టల రంగు కూడా త్వరగా పోయే అవకాశం ఉంది.

**ఇంటిలోపల బట్టలు ఆరబెట్టవద్దు :** కొంతమంది ఇంటిలోపల బట్టలు ఆరబెడతారు. బట్టలలో తేమ ఉంటుంది. ఇలా ఇంట్లోకి తేమ వచ్చే ప్రమాదం కూడా ఉంది. ఇది కంటిలో ప్రమాదకరమైన ఫంగల్ ఇన్ఫెక్షన్‌కు దారి తీస్తుంది.

**బట్టలలో తేమ వల్ల ఇన్ఫెక్షన్ :** బట్టలు సరిగా ఉతకకపోవడం, ఆరబెట్టకపోవడం వల్ల బట్టల్లో తేమ అలాగే ఉంటుంది. ఇది బ్యాక్టీరియాను మోసుకొస్తుంది. ఇది చర్మంపై స్కిన్ డెర్మటైటిస్ అనే అలెర్జీని కలిగిస్తుంది.

**వర్షంలో బట్టల నుంచి ఫంగల్ ఇన్ఫెక్షన్ :** మీకు ఫంగల్ ఇన్ఫెక్షన్ లేదా చర్మంపై మొటిమలు ఉంటే దీనికి కారణం మీ బట్టల్లో ఉండే తేమ కూడా కావచ్చు. బట్టలు సరిగ్గా ఆరబెట్టక పోవడం వల్ల కూడా బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ వస్తుంది.

# కీళ్ల సంరక్షణకు ఆలివ్

వయసు పెరిగే కొద్దీ శరీరంలో అనేక సమస్యలు వేధిస్తుంటాయి. మధుమేహం, అలసట, బలహీనత వంటి సమస్యలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇందులో ప్రధానంగా ప్రతి ఒక్కరిని వేధిస్తున్నవి మోకాళ్లు, కీళ్ల సమస్యలు. ఈ సమస్యలను తగ్గించుకోవడానికి అనేక విధాల చికిత్సలు తీసుకుంటారు. కానీ ఈ సమస్యలు మాత్రం తగ్గవు.

ఆలివ్ చెట్టు ఆకుల రసం మోకాళ్ల నొప్పులను తగ్గిస్తుంది. ఆలివ్ లేదా ఆలివ్ ట్రీ లీఫ్ ఎక్స్‌ట్రాక్ట్ పెయిన్ కిల్లర్‌గా పనిచేస్తుంది. వీటిని పాలీఫెనాల్స్ అని కూడా అంటారు. ఇవి శోధ నిరోధక ప్రభావాలను కలిగి ఉంటాయి. అలాగే దీర్ఘకాలిక కీళ్ల నొప్పులతో బాధపడుతున్న రోగులలో వాపును తగ్గించ డంలో సహాయపడతాయి.



రోనరీ ధమనుల లోపల కొవ్వు పేరుకుపోవడాన్ని తగ్గించడంలో ద్వారా ఆలివ్ ఆయిల్ గుండెను కాపాడుతుందని అధ్యాయనాలు చెబుతున్నాయి. రొమ్ము క్యాన్సర్, అల్సరేటివ్ కొలిటివ్, డిప్రెషన్‌ను కూడా తగ్గించడంలో నూ సహాయపడుతుంది.

ఇటీవల ఓ వెబ్‌సైట్స్‌లో ప్రచురించిన ఈ పరిశోధనలో 55 అంతకంటే ఎక్కువ వయస్సు గల 124 మంది పాల్గొన్నారు. ఈ పరిశోధనకు స్విస్ ఎముకల శాస్త్రవేత్త మేరీ నోల్లే హెూర్కాజాడా నాయకత్వం వహించారు. 124 మందిలో పురుషులు, మహిళలు ఇద్దరూ సమాన సంఖ్యలో ఉన్నారు. వారిలో సగానికి పైగా అధిక బరువు ఉన్నవారు కూడా ఉన్నారు. వారిలో 62 మందికి రోజుకు రెండుసార్లు 125 మి. గ్రా ఆలివ్ ఆకుల రసం మాత్ర రూపంలో ఇచ్చారు. మరికొందరికి ప్లేసిబో ఇచ్చారు.



6 నెలల తర్వాత వారి మోకాలి నొప్పులు, ఆస్టియో ఆర్థరైటిస్ ఫలితాల స్కోర్ ఆధారంగా టెస్ట్ చేశారు. ఇందులో వారి మోకాళ్ల నొప్పులు తగ్గినట్టుగా తేలింది. అలాగ ప్లేసిబో తీసుకున్న వారిలో మార్పులు తక్కువగా కనిపించాయి.

పరిశోధకుల అభిప్రాయం ప్రకారం డైటరీ సప్లిమెంట్స్ మోకాలి నొప్పిని తగ్గించగలవు. పురాతన గ్రీస్ నుండి సహజ నివారణలలో ఆలివ్ ఆకులను ఉపయోగిస్తున్నారు. రోగనిరోధక శక్తిని పెంచడానికి ఆలివ్ ఆకులను ఉపయోగించారు. అయితే ఈ ఆకుల రసాన్ని తీసుకోవడానికి ముందు వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# తోడేళ్లుపడ్డాయి

ఊళ- "నేను మతవాదిని" అంటూ ఊళ ఊళ- "నేను కులవాదిని అంటూ ఊళ ఊళ- "నేను ప్రాంతీయవాదిని" అంటూ ఊళ...

ఊళలు వినిపిస్తున్నాయి... ఊళలు వినిపిస్తున్నాయి... కవిత్వంలో ఊళలు వినిపిస్తున్నాయి... తోడేళ్లుపడ్డాయి... తోడేళ్లుపడ్డాయి... కవిత్వంలో తోడేళ్లుపడ్డాయి...

కవిత్వం తోడేళ్లమయమైపోయింది కవిత్వం తోడేళ్ల పాలైపోయింది.

విదేశీభావాల ఉన్మాదంతోనూ, విదేశీవర్ణాలు పూసుకుని ఊగుతూనూ, వికారపుటాలోచనలతోనూ, మదంతోనూ, చవకబారుతనంతోనూ, మందు, పొందులతోనూ మతిపగిలిన తోడేళ్లు కవిత్వంలో పడ్డాయి... కవిత్వాన్ని గాయపరుస్తూనే ఉన్నాయి...

భాషను ఛిద్రం చేస్తున్నాయి భావాన్ని ఛిద్రం చేస్తున్నాయి పెద్ద ఎత్తున సాహిత్యానికి హాని చేస్తున్నాయి.

ఎక్కడి కొడవలినో, గొడ్డలినో తెచ్చి ఇక్కడ గాయం చేస్తున్నాయి... ఎక్కడి నిప్పునో తెచ్చి ఇక్కడ చిచ్చు పెడుతున్నాయి...

సగటు మనిషి ఆకలి, బాధ అక్కర్లేదు వాటికి, సమాజం, సంస్కారం అక్కర్లేదు వాటికి మనిషి మనిషిగా కనిపించడం లేదు వాటికి వీరంగం చేస్తున్నాయి తోడేళ్లు, ప్రమాదాల్ని తెస్తున్నాయి తోడేళ్లు.

అసభ్యత, బూతులతో సంఘటితమైనాయి ఆ తోడేళ్లు రోతల రొచ్చులో సంగమమైనాయి ఆ తోడేళ్లు నీచత్వపు మురుగులో సమ్మేళనమైనాయి ఆ తోడేళ్లు.

ఆ తోడేళ్లకు బలపకూడదని ప్రజలు నిర్ణయించుకున్నారు ప్రజలు స్వచ్ఛందంగా కవిత్వాన్ని వదిలించుకుంటున్నారు.

ఆ తోడేళ్లు కొరుక్కు తింటూంటే పుండైన భావం నుంచి వక్రత రక్తంగా స్రవిస్తోంది... ఆ తోడేళ్లు కొరుక్కు తింటూంటే పుండైన భాష నుంచి వికారం చీముగా కాఱుతోంది...

కవిత్వం ఆ తోడేళ్ల దాడికి విలవిల్లాడుతోంది... కవిత్వం అన్నది త్వరలోనే చచ్చి పోబోతోంది.

అవును అవి అసాహితీ శక్తులు ఆపై అవి అసాంఘిక శక్తులు ఆ తోడేళ్లు కవులు.

రోచిష్మాన్ . 9444012279

# ఈ నెల 18న యూత్ హాస్టల్స్

## ట్రెక్కింగ్ కార్యక్రమం- మాధవస్వామి ఆలయం నుండి సింహాచల దేవస్థానం వరకు ట్రెక్కింగ్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం సిటీ యూనిట్ ఆధ్వర్యంలో ప్రకృతి ప్రేమికులకు కోసం ఈ నెల 18న ఆదివారం ట్రెక్కింగ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ప్రోగ్రామ్ డైరెక్టర్ చంద్రశేఖర్ పండా ఒక ప్రకటనలో తెలిపారు.ఈ ట్రెక్కింగ్ మాధవధార శ్రీ మాధవస్వామి ఆలయం నుండి ఆరోజు ఉదయం 7 కు ప్రారంభమై ట్రెక్ సింహాచలం కొండల మీదుగా సింహాచలం ఆలయం వద్ద 9 గంటలకు ముగుస్తుందని తెలిపారు. సుమారు రెండు గంటలపాటు ఈ ట్రెక్కింగ్ వ్యవధి ఉంటుందన్నారు.ఈ ట్రెక్కింగ్ లో పాల్గొనే వారు సరిగ్గా ఉదయం 6 గంటలకు మాధవస్వామి ఆలయం దగ్గర హాజరు కావాలన్నారు. ట్రెక్కింగ్ లో పాల్గొనే పిల్లలకు 9 సంవత్సరాలు అంతకంటే ఎక్కువ వయస్సు ఉండాలని పేర్కొన్నారు.ఉదయం ట్రెక్కింగ్ లో పాల్గొనే ప్రతి ఒక్కరికీ అల్పాహారం అందిస్తామన్నారు.ట్రెక్కింగ్ పాల్గొనే వారందరికీ మార్గనిర్దేశం చేయడానికి గైడ్‌లను ఏర్పాటు చేస్తామన్నారు.

లేడీస్,జెంట్స్, పిల్లలు ట్రెక్కింగ్ చేసేటప్పుడు తప్పనిసరిగా బూట్లు ధరించాలన్నారు.మహిళలు తమ భద్రత కోసం చుడీదార్ ధరించాలన్నారు. పురుషులు ట్రాక్స్ సూట్ గాని ప్యాంట్,షర్ట్ గాని ధరించాలన్నారు. ట్రేక్కింగ్ లో చిన్న బ్యాగ్‌ని తీసుకువెళ్లాలన్నారు. ప్రకృతి పర్యావరణ కాపాడుతూ ట్రెక్కింగ్ చేసేటప్పుడు తిన్నా వేస్ట్ అందులో వేసుకోవాలన్నారు.ఎక్కడ పారేయకుండా డస్ట్ బిన్ లో మత్రమే వేయాలన్నారు. ట్రెక్కింగ్ తర్వాత పార్టిసిపేషన్ సర్టిఫికేట్‌లను పంపిణీ చేస్తామన్నారు. ట్రెక్కింగ్ లో పాల్గొనేవారు పార్టిసిపేషన్ ఫీజు 150 రూపాయలు చెల్లించి పేరు, వయస్సు, చిరునామా ముందుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. పేర్లు నమోదుకు పార్టిసిపేషన్ ఫీజు

అసోసియేషన్ సిటీ యూనిట్ చైర్మన్ ఎస్.ఆర్.సి. మోహన్ రావు 9391144968, ఆర్గనైజింగ్ సెక్రటరీ చంద్రశేఖర్ పండా 9703360044, సభ్యులు హీరా సింగ్

9866808873 ఫోన్ పే నెంబర్లకు చెల్లించి,మిగతా వివరాల కోసం సంప్రదించాలని తెలిపారు.

# జర్నలిస్టులకు పరామర్శ- ఓదార్పు







**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరానికి చెందిన పలువురు జర్నలిస్టులు వేర్వేరు అనారోగ్య సమస్యలతో బాధపడు తుండగా వారిని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి, సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు గంట్ల శ్రీనుబాబు పరామర్శించి, ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులతోనూ మాట్లాడి తామంతా అండగా ఉంటామని భరోసా కల్పించారు. సీనియర్ వీడియో జర్నలిస్టు శివ గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతుండగా వారి కుటుంబ సభ్యులు కేరళలో చికిత్స అందిస్తున్నారు. కొంత కోలుకున్నప్పటికి ఇంకా అనారోగ్య సమస్యలు వెంటాడుతున్నాయి. అప్పట్లో రెండుసార్లు చికిత్సకు సాయం అందించిన శ్రీనుబాబు తాజాగా మరో రూ.5వేలు అందజేశారు. ఇక ఎన్ టివిలో వీడియో జర్నలిస్టుగా సేవలం దిస్తున్న శ్రీధర్ కొద్దిరోజుల క్రితం తీవ్ర ప్రమాదానికి గురయ్యాడు. దీంతో కుడి చేయి విరిగిపోగా తలపైన తీవ్ర గాయాలయ్యాయి. దీంతో శ్రీధర్‌ను పరామర్శించి రూ 5వేలు అందజేసారు. మరో సీనియర్ పాత్రికేయుడు కుటుంబానిరి రూ 10 వేలు నగదు సాయం అందజేశారు.

**విద్యా సాయం కింద రూ.30 వేలు విరాళం**

ఇక నగరానికి చెందిన వీడియో జర్నలిస్టు పి.ఎస్.బి.సతీష్ బాబు కుమారుడు సిద్దు ఇటీవలే ఉన్నత విద్య కోసం ఒక యూనివర్సిటీలో చేరారు. దీంతో అతని ఫీజు నిమిత్తం గంట్ల శ్రీనుబాబు మంగళవారం రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. తనతో పాటు ఆంధ్రా యూనివర్సిటీలో విద్యాభ్యాసం సాగిస్తున్న మరో విద్యార్థినికి ఫీజు నిమిత్తం రూ.20వేలు సాయం అందజేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ కేవలం వృత్తిపైనే ఆదారపడి జీవనం సాగిస్తున్న జర్నలిస్టులు అనేక మంది తీవ్రమైన అనారోగ్య సమస్యలు, ప్రమాదాల బారిన పడి తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. వారిని పరామర్శించి తన పరిధి మేరకు సాయం చేయాలని భావించి ఈ చిరు సహాయం అందజేసినట్లు చెప్పారు. జర్నలిస్టులకు ప్రభుత్వ పరంగా మెరుగైన వైద్య సదుపాయాలుతో పాటు పిల్లలకు ఫీజు రాయితీ, ఇళ్ల స్థలాలు కల్పించినట్లు అయితే చాలా వరకు ఆయా కుటుంబాలకు భరోసా కలుగుతుందన్నారు. తాను చేసింది చిరు సహాయమే అయినప్పటికి వారికి కొంత తోడుగా ఉంటుందని, ఇతరులు కూడా సహాయం చేసేందుకు దోహదపడుతుందని శ్రీనుబాబు పేర్కొన్నారు.

# మంగళగిరి జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీ



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో మొదటి రోజు జనవాని కార్యక్రమంలో విశాఖ నగర జనసేన పార్టీ నగర అధ్యక్షులు, విశాఖ దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ అర్జీదారుల యొక్క సమస్యలను తెలుసుకొని సంబంధిత శాఖల అధికారులు తో మాట్లాడి, వాటిని వెంటనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తున్నారు.

# "నిజమైన ఆనందం ఏమిటంటే...."

"నేను మిమ్మల్ని స్వర్గంలో కలిసినప్పుడు, నేను మిమ్మల్ని గుర్తించి మీకు మరోసారి ధన్యవాదాలు చెప్పాలి."

(ఒక వికలాంగుడి మాటలు భారతీయ కుబేరుడిని పరవశింప చేసాయి)

ఒకసారి ఒక ఇంటర్వ్యూలో భారతీయ బిలియనీర్ రతన్‌జీ టాటాను రేడియో ప్రెజెంటర్ ఇంటర్వ్యూ చేసినప్పుడు ఒక మాట అడిగాడు.

"సార్, జీవితంలో అత్యంత సంతోషాన్ని పొందినప్పుడు మీకు ఏమి గుర్తుకు వస్తుంది?"

అందుకు రతన్‌జీ టాటా ఇలా చెప్పారు.

"నేను జీవితంలో సంతోషం యొక్క నాలుగు దశలను దాటాను. చివరకు నిజమైన ఆనందం అంటే ఏమిటో నేను అర్థం చేసుకున్నాను... మొదటి దశ, బిసంపద మరియు వనరులను కూడబెట్టుకోవడం.బి కానీ ఈ దశలో నేను కోరుకున్నంత ఆనందం లభించలేదు. రెండవ దశ... బివిలువైన వస్తువులు మరియు వస్తువులను సేకరించడం.బి కానీ ఈ వస్తువుల యొక్క ప్రభావం కూడా తాత్కాలికమైనదని మరియు విలువైన వస్తువుల మెరుపు ఎక్కువ కాలం ఉండదని నేను గ్రహించాను. అప్పుడు మూడవ దశ వచ్చింది... అది ఒక పెద్ద ప్రాజెక్ట్ పొందడం. తద్వారా నాకు ఇండియా మరియు ఆఫ్రికాలో 95% డీజిల్ సరఫరా ఉండేది. నేను భారతదేశం మరియు ఆసియాలో అతిపెద్ద ఉక్కు కర్మాగారానికి యజమానిని కూడా అయ్యాను. కానీ ఇక్కడ కూడా నేను ఊహించినంత ఆనందం లభించలేదు. ఇకయనాల్గవ దశ ఏమిటంటే..., కొంతమంది వికలాంగ పిల్లలకు, దాదాపు 200 మంది పిల్లలకు వీల్ చైర్స్ కొనివ్వమని నా స్నేహితుడు నన్ను కోరాడు. స్నేహితుడి కోరిక మేరకు వెంటనే 200 వీల్ చైర్లు కొనేసి, తీసుకెళ్ళి ఇవ్వమన్నాను. కానీ నా మిత్రుడు ఏమన్నాడంటే.... నేను కూడా అతనితో వెళ్లి ఆ పిల్లలకు వీల్ చైర్లు తన చేతులతోనే ఇవ్వమని పట్టుబట్టాడు. సరేనని నేను రెడీ అయ్యి అతనితో వెళ్ళాను. అక్కడ ఆ పిల్లలకు ఈ చక్రాల కుర్చీలను నేనే నా చేతులతో ఇచ్చాను. అప్పుడు ఆ పిల్లల ముఖాల్లో విచిత్రమైన ఆనందం కనిపించింది. వాళ్లంతా వీల్‌చైర్స్ లో కూర్చుని సరదాగా తిరగడం చూశాను. తరువాత వారితో కలిసి ఒక పిక్నిక్ స్పాట్‌కు చేరుకున్నాము. అక్కడ వారు వీల్ చైర్లతోనే ఒక రన్నింగ్ రేస్ పెట్టుకున్నారు. గెలిచిన వారికి బహుమతిగా ఇచ్చిన డబ్బులను విచిత్రంగా అందరూ సమానంగా పంచుకుని పండగ చేసుకున్నారు.

అది చూశాక నా లోపల వింత అనుభూతి కలిగింది. నిజంగా అప్పుడు నేను నిజమైన, అపూర్వమైన ఆనందాన్ని అనుభవించాను. ఆతర్వాత నేను బయలుదేరాలని నిర్ణయించుకున్నప్పుడు, ఆ పిల్లలలో ఒకడు నా కాలు పట్టుకున్నాడు. నేను నెమ్మదిగా నా కాళ్ళను విడిపించుకోవడానికి ప్రయత్నించాను. కానీ ఆ పిల్లవాడు నా ముఖం వైపు చూస్తూ నా కాళ్ళను ఇంకా గట్టిగా పట్టుకున్నాడు.

నేను వంగి పిల్లవాడిని ఇలా అడిగాను: "మీకు ఇంకా ఏమైనా కావాలా?" అంటే...

అప్పుడు ఆ పిల్లవాడు ఇచ్చిన సమాధానం నన్ను దిగ్భ్రాంతికి గురిచేయడమే కాకుండా జీవితంపట్ల నా దృక్పథాన్ని పూర్తిగా మార్చేసింది.

ఇంతకీ ఆ పిల్లవాడు ఏమన్నాడంటే...

"దయచేసి మిమ్మల్ని ఇంకొంతసేపు ఇలా దగ్గరగా చూడనివ్వండి. ఎందుకంటే నేను మీ ముఖాన్ని బాగా గుర్తుంచుకోవాలి అనుకుంటున్నాను." అన్నాడు కృతజ్ఞత నిండిన మెరిసే కళ్ళతో. "ఏం ఎందుకలా?" అని నేనంటే... "మిమ్మల్ని మళ్ళీ నేను స్వర్గంలో కలిసినప్పుడు, అక్కడ మిమ్మల్ని బాగా గుర్తించగలను. మరియు ఇంకోసారి మీకు ధన్యవాదాలు చెప్పగలను.. అందుకే" అన్నాడు.

ఆ మాటలు వింటుంటే... అప్పుడు.. అప్పుడే... నాకు అసలైన ఆనందం అంటే ఏమిటో, అది ఎక్కడ ఉంటుందో అర్థమయ్యింది." అన్నారు రతన్ టాటా.

(ఇప్పుడు దాదాపు మనందరం సంపదలు ఉంటేనే ఆనందం అనే భ్రమలో ఉంటూ అసలైన ఆనందాన్ని తాకట్టు పెట్టి సంపదలను పోగేసుకుంటున్నాం. కానీ కోట్లు కూడబెట్టిన కుబేరులు చెప్పే ఇలాంటి మాటలు వింటే మనకు కనువిప్పు కలిగిస్తాయి.... అంతేకదా!(ఇదిసేకరణే)... : ౦వెలిశెట్టి నారాయణరావు, విశ్రాంత సాంఘికశాస్త్ర ఉపాధ్యాయుడు, ఆత్మకూరు పట్టణం, నెల్లూరు జిల్లా)

# గురువు లోకోత్తరుడు

జ్ఞానదానం చేసిన సద్గురువుకు దృష్టాంతం మూడు లోకాలలో కనపడదు. 'స్పర్శమణి ఇనుప ముక్కను బంగారంగా మారుస్తుంది. దానిని దృష్టాంతముగా చూపవచ్చు కాదా' అంటే అది యుక్తం కాదు. ఎందువల్లనంటే బంగారంలా మారిన ఇనుప ముక్క మరొక ఇనుప ముక్కను బంగారంగా మార్చలేదు. కాని గురువు పాదాలు ఆశ్రయించిన శిష్యుని తనంతటి వాడిగాను, మళ్లీ మరొకరిని కూడా అలా చేయగలవానిగాను తీర్చిదిద్దుతాడు. అందువల్ల సద్గురువుకు ఉపమానం అనేది లేదు. గురువు లోకోత్తరుడు. లోకంలో అందరినీ మించినవాడు. జగద్గురువులు శ్రీ శంకరాచార్యులవారు శతశ్లోకి-1లో ఈ విషయం చెప్పారు. అటువంటి గురుపరంపరలో ప్రముఖులు శ్రీ విద్యారణ్యస్వామి వారు. హిందూ మత పునరుజ్జీవనానికి కృషి చేసిన మహా వ్యక్తులలో శ్రీస్వామి విద్యారణ్యులు ఒకరు.

**శ్రీ విద్యారణ్యుల జననం..**

బాల్యం...ఆయన కలిశకం 4397వ సంవత్సరం, శ్రీ దుర్ముఖినామ సంవత్సరం వైశాఖ శుద్ధ సప్తమి బుధవారం- పుష్యమీ నక్షత్రం ధనుర్లగ్నంలో జన్మించాడు. ఆయన చిన్ననాటి పేరు మాధవుడు. 11-4-1296లో ఆయన జన్మించాడు.

తండ్రే గురువు...

మాధవునకు తండ్రే గురువు. ఆయన వద్ద తర్క శాస్త్రమును క్షుణ్ణంగా అభ్యసించాడు. వేదాధ్యయనం, వ్యాకరణం, మీమాంశ శాస్త్రాలకు తండ్రే గురువుకాగా అతను అనతి కాలంలోనే వాటిని ఔపోసన పట్టాడు.

శ్రీ శంకరానందుల వారి వద్ద శిష్యరికం...

అత్యంత సుప్రసిద్ధులైన శ్రీ శంకరానందుల వారి వద్దకు విద్య నేర్చుకునేందుకై మాధవుడు వెళ్లగా దివ్యజ్ఞాన సంపన్నుడైన ఆ సద్గురువు వచ్చిన శిష్యుడు సామాన్యుడు కాడని, వేద, ధర్మరక్షణ కోసం అవతరించిన మహా యోగి అని గ్రహించాడు. సర్వ వేదాంత శాస్త్రాల రహస్యాన్ని మిక్కిలి వాత్సల్యంతో ఆయన మాధవునికి బోధించగా, సర్వవిద్యలను నేర్చిన మాధవుడు మాధవాచార్యుడై ఇంటికి వచ్చి గృహస్థ జీవితాన్ని ఆరంభించాడు.

పిలచి పీఠాధిపత్యము నొసగిన శృంగేరీ శంకర పీఠాధిపతులు..

శ్రీశ్రీశ్రీ విద్యాతీర్థులవారు, మాధవాచార్యుల తపఃశక్తి, వేద వేదాంగాలలో సాధించిన అపూర్వ పాండిత్యము, మంత్ర శాస్త్రాలలో గల అఖండ ప్రజ్ఞా విశేషణములను గూర్చి తెలుసుకుని, ఆ ఉద్దండ పండితునికోసం కబురుపెట్టారు. దేశం అనాడు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించమని సూచిస్తూ, తన తదనంతరం పీఠాధిపత్యాన్ని వహించగల సమర్థుడు మాధవాచార్యుడేనని అభివర్ణించాడు.

ఎంతోపాండిత్యం సంపాదించినా మాధవుడు ఏదో తెలియని అసంతృప్తి, లేమిని, లోటును ఎదుర్కొంటున్న అనుభూతిని పొందాడు. ఏదో తెలియనని తపన ధర్మరక్షణకై చేయాలని అతన్ని నిలువనీయకుంది.

ఆ సందర్భంలోనే శ్రీ శృంగేరీ పీఠాధిపతుల సాంగత్యం ఆయనకు లభించింది. ఫలితం యోగిగా, విద్వాంసునిగా పేరుగాంచిన మాధవాచార్యులు 1331 సంవత్సరంలో సన్యసించి శ్రీ విద్యారణ్య స్వామిగా అవతరించారు. ఆనాటి గురువుల కఠిన పరీక్షలను ఎదుర్కొని కఠొర నియమాలు ఆచరించినందున విద్యారణ్యుల దైవశక్తి వృద్ధియైనది. విద్యాశంకరులు రెండు సంవత్సరములు విద్యారణ్యులకు శిక్షణను ఇచ్చి దైవ సమాధిని పొందారు. ఆ తర్వాత పూర్తిగా మఠం బాధ్యతను స్వీకరించిన శ్రీ విద్యారణ్యులు 55 సంవత్సరములు ధర్మ పరిరక్షణ చేస్తూ,అనేక అద్భుత గ్రంథములు రచించారు.

మహమ్మదీయ దండయాత్రల వల్ల బలవుతూ బలవంత మతమార్పిడికి గురవుతున్న ఎందరినో మత మార్పిడికి గురికాకుండా హిందూ ధర్మ పునఃప్రతిష్ట చేసారు. తన దివ్య ఆధ్యాత్మిక శక్తితో ఎందరినో తరింపచేసారు.

శ్రీ విద్యారణ్య దేశాటనం...శ్రీవ్యాస దర్శనం...

శ్రీ విద్యారణ్యులు దేశ యాత్రకు బయలుదేరి నలుమూలలా హిందూ ధర్మ ప్రచారం చేసారు. కాశీకి వెళ్లి విశ్వనాధుని దర్శించారు. గంగానదిలో స్నానానికై మణికర్ణికా ఘాట్‌కువెళ్లగా ఆయనకు శ్రీ వ్యాస దర్శనం లభించింది. విద్యారణ్యులను రానున్న కాలంలో కర్నాటక దేశాన రాజ్యస్థాపన చేయమని, అక్కడ రాజ్యస్థాపన చేసి విజయనగర సామ్రాజ్యం 300 ఏళ్లు విలసిల్లగలదని వ్యాసుడు ఆశీర్వదించారు. బ్రహ్మానంద పరవశులై విద్యారణ్యులు వ్యాసుని పాదధూళిని స్వీకరించి, త్రివేణీ సంగమం, గయ, మథుర, అయోధ్య మొదలైనవి సందర్శించి తుంగభద్రానది వద్దకు వచ్చిరి.

తుంగ భద్ర తీరంలో రాజపురుష ద్వయం

ముస్లిం దండయాత్రల్లో బలవంతాన మతమార్పిడికి గురైన హరిహర రాయలు, బుక్కరాయలు వారు వారిని తన దివ్య బోధనల ద్వారా హిందు మతంలోకి చేర్చారు శ్రీ విద్యారణ్యులు. ఆయన ఆ పని చేయకుంటే 300 సంవత్సరాల తర్వాత తల్లికోట యుద్ధానంతరం కృష్ణానదినుంచి తుంగభద్ర వరకు ఒక్క హిందువు లేక యావన్మందీ ముస్లింలు అయిపోయేవారు అని చారిత్రక పరిశోదకుల ఉవాచ. అంతటి ఘోర విపత్తునుండి హిందూ మతాన్ని కాపాడిన అద్భుత యోగి పుంగవుడు శ్రీ విద్యారణ్యులు. వీర శివాజీ, శ్రీకృష్ణదేవరాయలు సమర్థరామదాసువలె దైవాంశలు గలవారు విద్యారణ్యులు. విజయనగర సామ్రాజ్య ప్రతిష్టాపకులుగా వీరి కీర్తి ఆచంద్రార్కం నిలిచింది.

విద్యారణ్యులు -

విజయనగర సామ్రాజ్య ప్రతిష్ఠాపన

విద్యారణ్యులు స్వయంగా మహాసంకల్పం చేసి వాస్తు పురుషుని ఆవాహన చేసి విజయనగర పునాది వేసేందుకై ముహూర్తం పెట్టారు.శ్రీ సామ్రాజ్యలక్ష్మి యంత్రస్థాపన చేసి, కచ్చితమైన సమయాన్ని ఘంటానాదం ద్వారా సూచిస్తానని ఆ సమయంలో ఖచ్చితంగా పునాదిరాయి పునాదిలో పడడానికి ఏర్పాటు చేసారు. కానీ వ్యాసభగవానుని ఆశీస్సులు నిజం చేసేటందుకో ఏమో 3,600 సంవత్సరాల పాటు నగరం సామ్రాజ్యం చెక్కుచెదరకుండా వుండేట్టు శ్రీ విద్యారణ్యులు పెట్టిన ముహూర్తానికి ముందే ఓ కాపాలికుని ఘంటరావం విని అదే గురువుగారి సూచనగా భావిస్తూ హరిహరరాయ సోదరులు పునాదివేసారు. మిక్కిలిగా తపస్సు చేసి శ్రీ విద్యారణ్యులు పెట్టిన శుభ ముహూర్తం వ్యర్థమైంది.

లగ్నం తప్పిన ముహూర్తాన్ని లెక్కగట్టి విద్యారణ్యులు నగర ఆయుర్ధాయాన్ని 2160 సంవత్సరాలుగా నిర్ణయించారు. తర్వాత ముహూర్త దోష కారణంగా ఆ నగరం శత్రువులచే ధ్వంసం గావింపబడుతుందని చెప్పారు. శ్రీ విద్యారణ్య కాలజ్ఞానం అని స్వామివారు రాసిన గ్రంథంలో ఈవిషయం పేర్కొననబడింది.

సౌందర్యవంతం...

విజయనగరం...

విద్యారణ్యుల తప్ఃలం.

- విదేశీయుల ప్రశంస

విజయనగర నిర్మాణానికి శ్రీ విద్యారణ్యులు స్వయంగా ఒక పథకంవేసారు. అభేద్యంగా ఉండే దుర్గ నిర్మాణానికి రచన చేసారు. 20 అడుగుల మందంతో, 30 అడుగుల ఎత్తు, 4 క్రోసుల పొడవుతో కోట నిర్మాణం చేసారు.

12 క్రోసుల నగరాన్ని అద్భుతంగా మలిచారు. విశాలమైన రాజమార్గాలు, రెండువైపులా రాజ పురుషులు ఇతర సిబ్బందికీ అందమైన భవనాలు, క్రీడాసరస్సులు, నడిబొడ్డున విరూపాక్ష ఆలయం, అద్భుత సౌందర్యంతో విద్యారణ్యులు తన వాస్తు ప్రావీణ్యాన్ని ఈ సామ్రాజ్య స్థాపనకు ధారపోసారంటే అతిశయోక్తి లేదు. పైనుంచి చూస్తే ఈ నగరం శ్రీచక్రం ఆకారంలో వుండడం ఒక ప్రత్యేకత. అందుకే దీన్ని 'శ్రీవిద్యానగరం' అని అంటారు.

శ్రీ విద్యారణ్యులు పెట్టిన శుభముహూర్తంలో అత్యంత వైభోవేపేతంగా నగర ప్రవేశం జరిగింది. ఆయన స్వయంగా సర్వ పుణ్య తీర్థముల జలాలతో బుక్కరాయలకు పట్టాభిషేకం చేసారు. అయితే విరూపాక్షదేవుడే సామ్రాజ్యానికి చక్రవర్తిగా శాసనం చేసారు. ఈ పద్ధతే చివరి వరకు కొనసాగింది. శ్రీ విద్యారణ్యులు ముందు ముందు ఎవరెవరు విజయనగరాన్ని పాలిస్తారు? ఎవరు ఎంత కాలం పాలిస్తారు? పేర్లు, సంవత్సరాలతో సహా తాను రచించిన గ్రంథలో పేర్కొన్నారట.

శ్రీ విద్యారణ్యుల రచనలు...

తన సోదరులైన సాయనాచార్యులు, ఎందరో ఉద్దండ పండితుల సహకారంతో 'వేదార్థాన్ని' వ్రాయడం చేసారు. హిందూ మత సముద్ధరణ లక్ష్యంగా ధర్మపాలకులు ఆచరించాల్సిన విషయాలు చెప్పడానికి ఆయన వేద భాష్యం ఓ మార్గం అని అభిప్రాయపడ్డారు. హిందూ ధర్మ రక్షణకు తన రచనలు కూడా అతి ముఖ్యంగా దోహదపడగలవని ఆయన ఆశించారు. ఆదర్శ సమాజంగా నాటి సమాజాన్ని తీర్చిదిద్దేందుకు తన రచనలు తోడ్పడాలని ఆయన భావించారు. దీనికి ఆయన ప్రత్యేకంగా 'ప్రాయశ్చిత సుధానిధి' అనే గ్రంథ రచన చేసారు.

ద్వాదశ లక్ష్మణి అనే పూర్వ మీమాంస గ్రంథం, సంగీతసారం అనే సంగీత గ్రంథం, అద్వైత సిద్ధాంత గ్రంథం, పంచదశి మొదలైనవి వీరి ముఖ్య రచనలు.

గొప్ప రాజనీతి కోవిదుడుగా ధర్మసంస్థాపన సల్పిన మహాయోగిగా ఆయన చిరస్థాయిగా సంస్మరణీయుడైనాడు. ధర్మ సంస్థాపనకు హిందూమత సంరక్షణకు కారకులైన ఇటువంటి మహానుభావులు నిత్య వందనీయులు. అందుకే మన కేలండర్‌లోని పండుగల పట్టికలో ఆ మహానుభావుని జయంతి కూడా నిలిచింది.



# సినిమా



## నిహారిక.. నువ్వు ఈ విజయానికి అర్హురాలివి: రామ్ చరణ్



నిర్మాతగా వ్యవహరించిన తొలి సినిమాతోనే విజయాన్ని అందుకున్నారు నిహారిక. 16 మంది కొత్త నటీనటులతో 'కమిటీ కుర్రోళ్ళు'ను నిర్మించారు. ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. దీంతో సినీ సెలబ్రిటీలు ఆమెకు శుభాకాంక్షలు చెబుతున్నారు. తాజాగా రామ్ చరణ్ ఈ సినిమాను ఉద్దేశించి పోస్ట్ పెట్టారు.

'నిహారిక.. ఘన విజయాన్ని సాధించినందుకు అభినందనలు. ఈ విజయానికి నువ్వు అర్హురాలివి. నీ టీమ్‌తో కలిసి నువ్వు పడిన కష్టం.. నీ కృషి, అంకిత భావం నిజంగా స్ఫూర్తిదాయకం. 'కమిటీ కుర్రోళ్ళు'లో భాగమైన అందరికీ అభినందనలు. ముఖ్యంగా ఈ కథకు జీవం పోసిన దర్శకుడు యదు వంశీకి ప్రత్యేక అభినందనలు' అని పేర్కొన్నారు. తాజాగా దర్శకధీరుడు రాజమౌళి కూడా ఈ టీమ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హీరో నానితో పాటు.. సంగీత దర్శకుడు దేవీశ్రీ ప్రసాద్, స్టార్ డైరెక్టర్‌లు నాగ్ అశ్విన్, క్రిష్, సుకుమార్‌లు 'కమిటీ కుర్రోళ్ళు' టీమ్‌ను అభినందించారు.

నూతన దర్శకులు, నటీనటులను ప్రోత్సహించాలని, కొత్త కథలను ప్రేక్షకులకు చేరువ చేయాలనే ఉద్దేశంతో నటి నిహారిక దీన్ని నిర్మించారు. గ్రామీణ నేపథ్యంలో సాగే విభిన్నమైన కథతో వంశీ దీనిని రూపొందించారు. తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ మూవీ సినీప్రియుల ఆదరణను సొంతం చేసుకుంది. ఈ విజయం పై నిహారిక మాట్లాడుతూ.. తాను జీవితంలో ఇప్పటి వరకు తీసుకున్న నిర్ణయాల్లో నిర్మాతగా మారడం ఒకటన్నారు.


## ఓటీటీలోకి వచ్చేస్తోన్న 'కల్కి'? స్ట్రీమింగ్ డేట్ ఇదేనా



ప్రభాస్ కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'కల్కి 2898 ఏడీ' . బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ప్రభాస్ అభిమానులతో పాటు సినీ ప్రియులంతా ఎదురుచూస్తున్నారు. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త వాళ్లలో జోష్ నింపుతోంది. ఆగస్టు 23 నుంచి ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వేదికగా ప్రసారం కానున్నట్లు తెలుస్తోంది. దీని హిందీ వెర్షన్ మాత్రం అదే తేదీ నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుందనే వార్తలు వైరల్ అవుతున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఎదురుచూస్తున్నారు.

కథేంటంటే: కురుక్షేత్రం తర్వాత ఆరు వేల ఏళ్లకు మొదలయ్యే కథ ఇది. భూమిపై తొలి నగరంగా పురాణాలు చెబుతున్న కాశీ, అప్పటికి చివరి నగరంగా మిగిలి ఉంటుంది. భూమిపై ఉన్న అన్ని వనరులను పీల్చేసి స్వర్గంలాంటి కాంప్లెక్స్‌ని నిర్మించి పాలిస్తుంటాడు సుప్రీం యాస్కిన్ (కమల్‌హాసన్). కాశీలో బౌంటీ ఫైటర్ అయిన భైరవ (ప్రభాస్) యూనిట్స్‌ని సంపాదించి కాంప్లెక్స్‌కి వెళ్లి అక్కడ స్థిరపడిపోవాలనే ప్రయత్నాల్లో ఉంటాడు. సుప్రీం యాస్కిన్ తలపెట్టిన ప్రాజెక్ట్ కె కోసం, కాంప్లెక్స్ సైన్యం కాశీకి వచ్చి గర్భం దాల్చే అవకాశాలున్న అమ్మాయిల్ని కొనుగోలు చేసుకుని వెళుతూ ఉంటుంది. అలా ఎంతోమంది అమ్మాయిల్ని ప్రాజెక్ట్-కె కోసం గర్భవతుల్ని చేసి, వారి నుంచి సీరమ్ సేకరిస్తూ ప్రయోగాలు చేపడుతుంటారు. అలా సుమతి (దీపికా పదుకొణె) కాంప్లెక్స్‌లో చిక్కుకుపోయి గర్భం దాలుస్తుంది. మరోవైపు రేపటి కోసం అంటూ శంబల ప్రజలు ఎన్నో త్యాగాలు చేస్తూ ఓ తల్లి కోసం ఎదురు చూస్తుంటారు. ఆ తల్లి సుమతి అని నమ్ముతారు. మరి ఆమెని కాంప్లెక్స్ ప్రయోగాల నుంచి ఎవరు కాపాడారు? చిరంజీవి అయిన అశ్వత్థామకీ, భైరవకీ సంబంధం ఏమిటి?సుప్రీం యాస్కిన్ ప్రాజెక్ట్ - కె లక్ష్యమేమిటి?అన్నది తెలియాలంటే సినిమా చూడాల్సిందే!

## స్వాతంత్ర్యదినోత్సవం.. థియేటర్స్‌లో చిత్రోత్సవం.. ఈ వారమే క్రేజీ మూవీలు



'మిస్టర్ బచ్చన్'గా ప్రేక్షకుల్ని పలకరించనున్నారు రవితేజ. ఆయన కథానాయకుడిగా హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన చిత్రమిది. టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. భాగ్యశ్రీ బోర్సే కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 15న థియేటర్స్‌లో సందడి చేయనుంది. అంతేకాదు, రవితేజ అభిమానుల కోసం ప్రీమియర్ షోలు ఒకరోజు ముందుగానే 14న పడనున్నాయి. రవితేజ ఇందులో ఐటీ అధికారిగా కనిపించనున్నారు. ఆయన ఎనర్జీ యాక్టింగ్, భాగ్యశ్రీ అందాలు, హరీశ్ శంకర్ టేకింగ్ వెరసి బాక్సాఫీస్ షేక్ చేసే బొమ్మను సిద్ధం చేసినట్టు ప్రచార చిత్రాలు చూస్తే తెలుస్తోంది.

**ఈ సారి సందడి 'డబుల్'**

రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్' ఎంతటి ఘన విజయాన్ని సాధించిందో తెలిసిందే. ఇప్పుడు ఆ వినోదాన్ని రెట్టింపు చేస్తూ 'డబుల్ ఇస్మార్ట్' అంటూ మరోసారి అలరించడానికి సిద్ధమయ్యారు. కావ్య థాపర్ కథానాయికగా నటిస్తున్న ఈ చిత్రంలో సంజయ్ దత్ కీలక పాత్ర పోషిస్తున్నారు. ఆగస్టు 15న (%ఎశీబఎశ్రీవ ఱంఝతీ తీవశ్రీఝంవ ఎఛవ%) థియేటర్స్‌లో సందడి చేయడానికి ఈ మూవీ సిద్ధమైంది. ఇప్పటికే విడుదల చేసిన పాటలు, ప్రచార చిత్రాలు సినిమాపై అంచనాలను పెంచాయి.

**మరో వైవిధ్యమైన పాత్రతో..**

విభిన్న పాత్రలతో వెండితెరపై అలరిస్తుంటారు విక్రమ్. పా.రంజిత్ దర్శకత్వంలో ఆయన నటించిన పాన్ ఇండియా మూవీ 'తంగలాన్'. ఈ జ్ఞానవేల్‌రాజా నిర్మించారు. పార్వతీ తిరువోతు, మాళవిక మోహనన్ ముఖ్య పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈనెల 15న విడుదల కానుంది. స్వాతంత్ర్యానికి పూర్వం కోలార్ గోల్డ్ ఫీల్డ్స్‌లో జరిగిన వాస్తవ సంఘటనల్ని ఆధారం చేసుకుని ఈ చిత్రం తెరకెక్కించారు.

ఒక మంచి గోదావరి సినిమాతో వినోదాన్ని పంచేందుకు సిద్ధమయ్యారు నార్నే నితిన్. ఆయన కథానాయకుడిగా జీఏ 2 పిక్చర్స్ పతాకంపై తెరకెక్కిన చిత్రం 'ఆయ్'. నయన్ సారిక కథానాయిక. అంజి కె.మణిపుత్ర దర్శకత్వం వహించారు. బన్నీ వాస్, విద్య కొప్పినీడి నిర్మించారు. అల్లు అరవింద్ సమర్పకులు. ఈ సినిమా కూడా ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఓ కార్యక్రమంలో బన్నీ వాస్ దీని గురించి మాట్లాడుతూ.. "ఈ సినిమా బుగ్గలు నొప్పి పెట్టేలా నవ్విస్తుంది" అని అంచనాలు పెంచేశారు.

**యాక్షన్ థ్రిల్లర్‌తో..**

జాన్ అబ్రహం, శార్వరీ వాఘ్, తమన్నా ప్రధాన పాత్రలు పోషిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వేదా'. నిఖిల్ అద్వాణీ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 15న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. . జీ స్టూడియోస్‌తో కలిసి మోనీషా అద్వాణీ, మధు భోజ్వానీ, జాన్ అబ్రహం నిర్మించారు. యాక్షన్ డ్రామాగా రూపొందిన 'వేదా'ను వాస్తవ సంఘటనల నుంచి స్ఫూర్తి పొంది తెరకెక్కించారు. నేటి సమాజంలో పరిస్థితులను ప్రతిబింబిస్తుందని చిత్ర బృందం తెలిపింది.

**26సార్లు రీమేక్.. ఇప్పుడు హిందీలో**

ఒకటికాదు, రెండు కాదు ఏకంగా 26సార్లు రీమేక్ అయి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లోనూ చోటు సంపాదించుకున్న పర్‌ఫెక్ట్ స్ట్రేంజర్స్ (%ూవతీటవష్‌ అ ూశీఅశీంఎఱబ్‌ఱ%) ఇప్పుడు హిందీలో 'ఖేల్ ఖేల్ మే' (%ఎష్రవశ్రీ ఎష్రవశ్రీ ఎవఱఅ%) గా రాబోతోంది. అగ్రకథానాయకుడు అక్షయ్ కుమార్, తాప్సి, అమ్మీ విర్క్, వాణీకపూర్, ఫర్దీన్‌ఖాన్, ఆదిత్య సీల్, ప్రజ్ఞా జైశ్వాల్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ముదస్సర్ అజీజ్ తెరకెక్కిస్తున్నారు. ఆగస్టు 15న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది.


## ఇలాంటి పాత్ర.. ఇండస్ట్రీలో ఇప్పటి వరకూ రాలేదు: విక్రమ్



'తంగలాన్'లో మాళవికా మోహనన్ పోషించిన పాత్రలాంటిది ఇండియన్ సినిమాలో ఇప్పటి వరకూ రాలేదని అన్నారు విక్రమ్. ఆయన హీరోగా దర్శకుడు పా. రంజిత్ తెరకెక్కించిన పాన్ ఇండియా చిత్రమిది. ఈ నెల 15న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం విజయవాడ, గుంటూరులోని పలు ప్రాంతాల్లో సందడి చేసింది. అనంతరం మీడియాతో సమావేశమైంది.

విక్రమ్ మాట్లాడుతూ.. "విజయవాడ వాతావరణం నాకు నచ్చింది. గతంలో నేను నటించిన 'అపరిచితుడు'కు.. మిగతా ప్రాంతాలతో పోలిస్తే ఇక్కడే ఎక్కువ వసూళ్లు వచ్చాయి. ఎప్పుడూ డైట్‌లో ఉండే నేను ఈ రోజు దాన్ని బ్రేక్ చేశా (విజయవాడ బాబాయ్ హోటల్‌లో టిఫిన్ బాగుందనే ఉద్దేశంతో). ఇడ్లీలు నోట్లో పెట్టుకోగానే కరిగిపోయేంత సాఫ్ట్‌గా ఉన్నాయి. కానీ, సాంబారు లేకపోవడమే కాస్త అసంతృప్తి. నేను విభిన్న పాత్రలు పోషించిన సినిమాలన్నింటినీ మీరు ఆదరించారు. ఇందులోనూ కొత్తగా కనిపిస్తా. బట్టతలలా కనిపించే గెటప్‌లో నటించాలంటూ ఈ పాత్ర గురించి దర్శకుడు చెప్పినప్పుడు నేను ఇబ్బందిగా ఫీలవలేదు. ముందు తరాల్లో చాలామంది అలానే ఉండేవారు కదా అనుకున్నా. ఇప్పుడు ఆ లుక్‌కు దూరమైనందుకు ఫీలవుతున్నా (నవ్వుతూ). ఇందులో రెగ్యులర్ కమర్షియల్ ఫైట్లు, పాటలు ఉండవు. భావోద్వేగాలు మెండుగా ఉన్న కథ ఇది. అన్ని ప్రాంతాల వారికి కనెక్ట్ అవుతుంది. పార్వతి తిరువోతు హీరో భార్యగా నటించారు. హీరో క్యారెక్టర్‌కు ఐదుగురు సంతానం. నాకు, పార్వతి మధ్య వైలెంట్ రొమాన్స్‌ను తెరకెక్కించారు దర్శకుడు. మాళవికా మోహనన్ పోషించిన పాత్ర చాలా కొత్తగా ఉంటుంది. అలాంటి రోల్ ఇప్పటి వరకూ ఇండియన్ సినిమాల్లో రాలేదు. యాక్షన్ సీక్వెన్స్ కోసం ఆమె ఎంతగానో శ్రమించింది. సంగీత దర్శకుడు జీవీ ప్రకాశ్ ఈ చిత్రానికి ప్రధాన బలం" అని తెలిపారు.

## 'కన్నప్ప' చిత్రం నుంచి 'చండుడు' ఫస్ట్ లుక్ రిలీజ్




డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి ప్రతీ సోమవారం ఒక అప్ డేట్ వస్తుందని ప్రకటించిన సంగతి తెలిసిందే. చెప్పినట్టుగానే విష్ణు మంచు తన చిత్రం నుంచి ప్రతీ సోమవారం ఒక అప్ డేట్ వదులుతున్నారు. సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్ వంటి వారు పోషించిన పాత్రలకు సంబంధించిన పోస్టర్‌లను రిలీజ్ చేసి అంచనాలు పెంచేశారు.

తాజాగా ఈ చిత్రంలో నటుడు సంపత్ పోషించిన పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. "అడివినే భయభ్రాంతుల్ని చేసే భీకర జాతి... నల్ల కనుమ నేలలో పుట్టారు.. మొసళ్ల మడుగు నీరు తాగి పెరిగారు.. భిల్ల జాతి అధినేత చండుడు" అంటూ భీకరమైన పోస్టర్‌ను రిలీజ్ చేశారు. నటుడు సంపత్ ఈ కారెక్టర్‌లో అందరినీ మెప్పించేలా కనిపిస్తున్నారు. గెటప్ చాలా కొత్తగా కనిపిస్తోంది.

కన్నప్ప చిత్రంలో డా.మోహన్ బాబు, మోహన్ లాల్, ప్రభాస్, బ్రహ్మానందం, బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ భాగమైన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చే విజువల్ వండర్‌గా రాబోతోంది. ఎంతో అంకితభావంతో విష్ణు మంచు కన్నప్ప పాత్రను పోషిస్తున్నారు.

మోహన్ బాబు నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నారు. ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్ షూటింగ్ చివరి దశకు చేరుకుంది. త్వరలోనే పూర్తి చేసి ప్రమోషన్ కార్యక్రమాలను విస్తృతస్థాయిలో చేపట్టనున్నారు.. డిసెంబర్‌లో ఈ సినిమా విడుదల కానున్న సంగతి తెలిసిందే.

## ఆ సినిమాకి రాజేంద్రప్రసాద్ ను వద్దనే అన్నారు: డైరెక్టర్ వంశీ



వంశీకి మంచిపేరు తెచ్చిపెట్టిన సినిమాలలో 'ప్రేమించు పెళ్లాడు' ఒకటి. ఉషాకిరణ్ మూవీస్ బ్యానర్ పై నిర్మితమైన ఈ సినిమా, 1985లో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. కథాకథనాలతో పాటు, పాటలు కూడా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అందువలన ఈ సినిమా మంచి విజయాన్ని సాధించింది. తాజా ఇంటర్వ్యూలో వంశీ ఈ సినిమాను గురించి ప్రస్తావించారు.

'ప్రేమించు పెళ్లాడు' సినిమాలో కథానాయకుడిగా రాజేంద్రప్రసాద్ ను అనుకున్నాను. కానీ అది రామోజీరావుగారికి ఎంత మాత్రం ఇష్టం లేదు. రాజేంద్ర ప్రసాద్ ను బాగా చూపిస్తానని రామోజీరావుకి బలంగా చెప్పాను. అప్పుడు ఆయన అయిష్టంగా ఒప్పుకున్నారు. ఆ తరువాత రాజేంద్రప్రసాద్ ఫొటోలు తీయించి రామోజీరావుకి పంపిస్తే, ఆయన నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది.

మండపేట సమీపంలో బ్రిటీష్ వాళ్ల కాలంనాటి హాస్పిటల్ ఒకటుంది. 'ప్రేమించు పెళ్లాడు' సినిమా షూటింగు అక్కడ జరుగుతుండగా, భానుప్రియ వాళ్లమ్మగారు అక్కడికి వచ్చారు. భానుప్రియ ఆ హాస్పిటల్లోనే పుట్టిందని చెప్పగానే నాకు చాలా ఆశ్చర్యం కలిగింది. భానుప్రియకి కూడా అక్కడికి వచ్చిన తరువాతనే ఆ విషయం తెలిసిందట" అని అన్నారు.

## విజయేంద్ర ప్రసాద్ కాల్‌తో ఎమోషనల్ అయ్యా: పూరి జగన్నాథ్



తాను తెరకెక్కించిన ఓ సినిమా ఫ్లాప్ అవ్వగా రచయిత విజయేంద్ర ప్రసాద్ ఫోన్ చేసి మాట్లాడడంతో ఎమోషనల్ అయ్యానని దర్శకుడు పూరి జగన్నాథ్ అన్నారు. హనుమకొండలోని జె.ఎన్.ఎస్. స్టేడియంలో నిర్వహించిన 'డబుల్ ఇస్మార్ట్' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో మాట్లాడారు. రామ్ హీరోగా ఆయన తెరకెక్కించిన చిత్రమిది. గతంలో ఇదే కాంబినేషన్‌లో వచ్చిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా రూపొందింది. ఈ నెల 15న ప్రేక్షకుల ముందుకు రానుంది.

దర్శకుడు మాట్లాడుతూ.. "హిట్ సినిమా తీస్తే చాలామంది ఫోన్ చేసి ప్రశంసిస్తారు. ఫ్లాప్ సినిమా విషయంలోనూ నాకు ఓ కాల్ వచ్చింది. చేసిందెవరో కాదు విజయేంద్ర ప్రసాద్. 'నాకో సాయం చేస్తారా?' అని అడిగారు. 'ఆయన కుమారుడు రాజమౌళే పెద్ద డైరెక్టర్. నేనేం హెల్ప్ చేయాలి?' అని మనసులో అనుకున్నా. 'తదుతరి చిత్రం ఎప్పుడు చేస్తున్నారు? మీరెప్పుడు చేసినా ఆ సినిమా కథ నాకు చెబుతారా?' అని అడిగారు. ఆయనెందుకు అలా అంటున్నారో కొంచెం అర్థమైంది. 'మీలాంటి డైరెక్టర్లు ఫెయిల్ అవ్వడం నేను చూడలేను. చిన్న చిన్న తప్పులు చేస్తుంటారు. అందుకే తీసే ముందు నాకు ఒక్కసారి చెప్పండి' అని అన్నారు. ఆయన మాటలతో భావోద్వేగానికి గురయ్యా. నాపై అభిమానంతో చేసిన ఆ కాల్‌ని ఎప్పటికీ మర్చిపోలేను. అయితే, ఈ స్టోరీ గురించి ఆయనకు చెప్పలేదు. జాగ్రత్తగా తెరకెక్కించి, సినిమానే చూపించాలనుకున్నా" అని చెప్పారు.

**రామ్ లేనిదే 'శంకర్' లేడు..**

"ఇక్కడికి రాకుండా, మిమ్మల్ని కలవకుండా మా సినిమాలు విడుదల కావు. 'డబుల్ ఇస్మార్ట్' అంటే నాకు రామ్ తప్ప మరేదీ గుర్తురాదు. అతడు ఎనర్జిటిక్ హీరో. సెట్స్‌లోకి అడుగుపెట్టినా, సీన్ పేపర్ చూస్తున్నా కసి కనిపిస్తుంటుంది. హెయిర్ స్టైల్, వాకింగ్ స్టైల్, తెలంగాణ యాస.. ఇలా ప్రతి దాంట్లో వైవిధ్యం చూపిస్తూ శంకర్ పాత్రలో ఒదిగిపోయాడు. నటుడిగానే కాదు.. రామ్ మంచి డ్యాన్సర్ అనే సంగతి తెలిసిందే. అతడు లేకపోతే శంకర్ క్యారెక్టర్ లేదు. 'ఇస్మార్ట్ శంకర్' కంటే రెట్టింపు ఉత్సాహంతో 'డబుల్ ఇస్మార్ట్'లో నటించాడు. సంజయ్ దత్‌కు నేను అభిమానిని. ఆయన ఈ సినిమాకి ప్రత్యేక ఆకర్షణ. హీరోయిన్ కావ్యా థాపర్.. రామ్‌కు పోటీగా డ్యాన్స్ చేసింది. తెలుగు డబ్బింగ్ చెప్పింది. అలీతో నాది 30 ఏళ్ల అనుబంధం. ఇందులో ఆయన మంచి పాత్ర పోషించారు. ఆ కామెడీ ట్రాక్ గురించి 15 సంవత్సరాల క్రితమే చెప్పా. మా నిర్మాణ సంస్థకు బలం ఛార్మినే" అని తెలిపారు.

**ఇతరుల కోసం మీ అభిప్రాయం మార్చుకోవద్దు: రామ్**

"ఇస్మార్ట్ శంకర్' ప్రీ రిలీజ్ ఇక్కడే చేశాం. మరోసారి ఇక్కడికి వచ్చి, మీ ఉత్సాహం చూస్తుంటే ఆనందంగా ఉంది. ఈ సినిమా విషయంలో అందరికంటే ఎక్కువగా మణిశర్మ కష్టపడ్డారు. సంజయ్ దత్‌తో కలిసి నటించడం సంతోషంగా ఉంది. కావ్యా థాపర్ హార్డ్ వర్క్ చేస్తుంది. అలీ నా బాల్యం నుంచి ఇప్పటికీ ఒకేలా ఉన్నారు (నవ్వుతూ). ఛార్మి లేనిదే 'డబుల్ ఇస్మార్ట్' లేదనుకుంటున్నా. ఆమె ఓ ఫైటర్. టాలీవుడ్‌కు స్ఫూర్తినిచ్చే దర్శకుడు పూరి జగన్నాథ్. దర్శకుడు, రచయిత కావాలనున్న చాలామంది ఆయన్ను చూసే ఇండస్ట్రీలోకి వచ్చి ఉంటారు. ఆయనతో కలిసి పని చేస్తే వచ్చే కిక్ ఎక్కడా రాదు. మనలో చాలామంది తమ అభిప్రాయానికి గౌరవం ఇవ్వడం లేదు. మనం ఓ రెస్టారెంట్‌లో తిన్న బిర్యానీ బాగుంటే.. మిగిలిన వారు బాగోలేదంటే మనపై మనకు డౌట్ ఉండకూడదు. నేను తిన్నాను బాగుందనుకోవాలి. సినిమాల విషయంలోనూ మీ కెరీర్ విషయంలోనూ అంతే. పక్కవారి ఒపీనియన్ వల్ల నీ ఒపీనియన్ మార్చుకోవద్దు. ఎందుకంటే ఇతరుల అభిప్రాయాలతో పోల్చుకుంటే మనం ఏ పనీ చేయలేం. మీరంతా నా వాళ్లు అనుకుని ఇదంతా చెబుతున్నా" అని అన్నారు. కార్యక్రమంలో కావ్యా థాపర్, ఛార్మి, అలీ తదితరులు పాల్గొన్నారు.

# गलतफहमियां त्यागें और अंगदान के लिए आगे आएं – जिलाधिकारी



**विशाखापट्टनम (विशाखा समाचार)** : जिला कलेक्टर एमएन हरेंधीरा प्रसाद ने जिले के लोगों से इस गलत धारणा से छुटकारा पाने का आह्वान किया है कि किसी का अंग दान दूसरों के जीवन को उज्ज्वल कर सकता है। उन्होंने कहा कि अंगदान एक महान कार्यक्रम है। ऐसे महान आयोजन में भाग लेना सौभाग्य की बात है। विश्व अंगदान दिवस के अवसर पर राज्य जीवन दान द्वारा आयोजित अंगदान जागरूकता कार्यक्रम मंगलवार की सुबह स्थानीय उदा चिल्ड्रेन एरेना में आयोजित किया गया। इस कार्यक्रम में मुख्य अतिथि के तौर पर जिला कलक्टर ने शिरकत की और संबोधित किया. उन्होंने कहा कि देशभर में करीब 5 लाख लोग अंगों का इंतजार कर रहे हैं और इन लोगों को अंग नहीं मिल पाने का कारण लोगों में उचित जागरूकता का अभाव है. उन्होंने कहा कि वह गलत धारणाएं लेकर सामने नहीं आ रहे हैं, हालांकि वह अंग प्रत्यारोपण करा सकते हैं। इसलिए, चिकित्सा कर्मचारियों और गैर सरकारी संगठनों को लोगों को शिक्षित करने और अंग दान के लिए आगे आने के लिए जागरूक करने के लिए कहा गया है। कलेक्टर ने लोगा. से यह राय बनाने की कामना की कि अंगदान से कोई नुकसान नहीं होगा। उन्होंने कहा कि ब्रेन डेड होने पर परिवार के सदस्यों की पूर्ण सहमति से ही अंग निकाले जा सकते हैं। उन्होंने यह भी स्पष्ट किया कि सरकारी नियमों के अनुसार दूसरों को अंग प्रत्यारोपण किया जाएगा

कलेक्टर ने सलाह दी कि दलालों के धोखे और प्रलोभन में न पड़ें जो पैसे देने पर अंग दिलाने का वादा करते हैं। उन्होंने उम्मीद जताई कि संभावना है कि भविष्य में उन्नत चिकित्सा उपलब्ध होगी, जिससे बेहतर इलाज मिलेगा और दूसरों के जीवन में रोशनी आएगी। जीवीएमसी आयुक्त पी. घ्च्ने बाद में किम्स आइकॉन एंड केयर अस्पताल के मालिकों को संबोधित किया जिन्होंने कई दानदाताओं से अंग एकत्र किए, जिनमें विपिन मेहता, सीएच भवानी, आर. रामालक्ष्मी, के. पवन कुमार, वी. श्रीनिवास राव, एस. ललिता शामिल हैं जिन्होंने अंग दान किए। ब्रेन डेड डॉ. संपत कुमार, राज्य जीवन दान समन्वयक। के.रामबाबू के साथ कलेक्टर को भी सम्मानित किया गया।

जीवीएमसी आयुक्त पी. घ्संपत कुमार ने कहा कि लोगों को अंगदान के प्रति जागरूक किया जाना चाहिए। इसके लिए विभिन्न रैलियां, शिविर और जागरूकता सम्मेलन आयोजित करने का सुझाव दिया गया है. उनका मानना घ्है कि अधिक लोग अंगदान के लिए आगे आएंगे और इससे कुछ अन्य लोगों के जीवन में रोशनी आएगी। कुछ क्षेत्रों में अंगों के नाम पर लोगों को धोखा दिया जा रहा है और ऐसी बातों पर विश्वास न करने की सलाह दी जाती है। उन्होंने कहा कि सरकारी नियमों और दिशानिर्देशों के अनुसार अंगों को दूसरों में प्रत्यारोपित किया जाता है।

## आर. सी. मिशन स्कूल कक्षा–8 के विद्यार्थियों के लिए देशभक्ति गीत प्रतियोगिता का आयोजन



वडताल, नडियाद, गुजरात : मंगलवार 13/8/2024 को कक्षा 8 में देस भक्ति गीत आयोजित कीया गया विद्यालय प्राचार्य अनिकेत डाभी उपस्थित थे। निर्णायक भूमिका निभाई। देशभक्ति गीतों हमारा मनोबल बढ़ाने और देश प्रेम की भावना जागृत करने में महत्वपूर्ण भूमिका निभाई है। गीत प्रतियोगिता में कुल बारह विद्यार्थियों ने भाग लिया। पहले नंबर पर प्रियांशी परमार, यश परमार, दूसरे नंबर पर श्रिया परमार, पार्थेकांगसिया, तीसरे नंबर पर पंकज परमार क्लास टीचर डॉ. शैलेश वानिया शैल का फूलों गुच्छ से अभिनंदन किया गया। प्रमाणपत्र प्रबंधक रेव. फाधर रुमाल्डो के कर कमल से अर्पण 15 अगस्त को किया जाऐगा सफल संचालन सिद्ध वाघेला द्वारा

# भ्रामक विज्ञापन मामले में बाबा रामदेव को बड़ी राहत



**नई दिल्ली (विशाखा समाचार)** : सुप्रीम कोर्ट ने योगगुरु रामदेव और पतंजलि आयुर्वेद के आचार्य बालकृष्ण को बड़ी राहत देते हुए उनके खिलाफ अवमानना का मामला बंद कर दिया, सुप्रीम कोर्ट ने लिखित माफी के बाद मामला बंद किया है। रामदेव और बालकृष्ण ने लिखित में माफी मांगी और कहा कि अब से पतंजलि के उत्पादों के बारे में भ्रामक विज्ञापन और भ्रामक दावे नहीं किये जायेंगे. सुप्रीम कोर्ट ने भ्रामक विज्ञापन मामले में योग गुरु रामदेव, उनके सहयोगी बालकृष्ण और पतंजलि आयुर्वेद लिमिटेड को जारी अवमानना छ्नोटिस पर 14 मई को अपना आदेश सुरक्षित रख लिया था।

भ्रामक विज्ञापन मामले में बाबा रामदेव को बड़ी राहतरू इससे पहले, पतंजलि आयुर्वेद लिमिटेड ने सुप्रीम कोर्ट को सूचित किया कि उसने उन 14 उत्पादों की बिक्री रोक दी है, जिनके विनिर्माण लाइसेंस अप्रैल में उत्तराखंड राज्य लाइसेंसिंग प्राधिकरण द्वारा निलंबित कर दिए गए थे। कंपनी ने न्यायमूर्ति हिमा कोहली और न्यायमूर्ति संदीप मेहता की पीठ को बताया कि उसने 5,606 फ्रेंच. इजी स्टोर्स को इन उत्पादों को वापस लेने का निर्देश दिया है। इसके बाद पीठ ने पतंजलि आयुर्वेद को हलफनामा दाखिल करने का निर्देश दिया. कोर्ट ने कहा कि एक हलफनामा दायर करना होगा जिसमें कहा गया हो कि सोशल मीडिया प्लेटफॉर्म द्वारा विज्ञापन हटाने के लिए किए गए अनुरोध का पालन किया गया है और इन 14 उत्पादों का विज्ञापन वापस ले लिया गया है.

## क्या आपने पहला राष्ट्रीय ध्वज देखा?



**चेन्नई (विशाखा समाचार)** : स्वतंत्रता दिवस को पिंगली वेंकैया द्वारा डिजाइन किए गए लहराते तीन–नुकीले झंडे के लिए याद किया जाता है। क्या आपने कभी वह झंडा देखा है जिसे पहली बार 15 अगस्त 1947 को अनावरण किया गया था? क्या आप जानते हैं वह झंडा कहां है? 12 फीट लंबा और 8 फीट चौड़ा राष्ट्रीय ध्वज चेन्नई के फोर्ट सेंट जॉर्ज संग्रहालय में संरक्षित है। यह देश भर में स्वतंत्रता दिवस पर अनावरण किये जाने वाले झंडों में से एक है। यह शुद्ध रेशम से बना है।

## .डॉ. विक्रम साराभाई (जयंती)



विक्रम साराभाई
अंतरिक्ष पर ही
उसने हमेशा पाया..
आकाश में सदा उड़ते रहो
मुव्वन्नेला झंडा..
यही उनका जीवनकाल है
एजेंडा..!

एक धनी परिवार में जन्म..
लेकिन खानदान में अखंड
स्वराज्य की आकांक्षा..
गांधी, नेहरू
उस घर में जो मेहमान आते हैं..
महाने के शब्द
विक्रमभाई के जीवन के सबक..
गहराई में भौतिकी
स्वर पाठ..!

कैम्ब्रिज में शिक्षा प्राप्त की
विश्वयुद्ध के कारण
अगर गिर भी जाओ तो ब्रेक लगाओ..
पुनः जारी रखें
डॉक्टरेट की उपाधि हासिल नहीं की..
कहीं भी भौतिकी है
साराभाई की पसंदीदा..!

कला के प्रति उनका जुनून
कलाकार ने यह किया
मृणालिनी उनकी जीवनसंगिनी हैं
माँ की राह पर बेटी...
बेटा अपने रास्ते पर..
उनके साथ यही हुआ
कलानिलयम..
और फिर रिसर्च लैब..!

सीवी रमन के शिष्यत्व में...
होमी बाबा के सानिध्य में
अंतरिक्ष के पिता के रूप में
विक्रम भाई गमनम
अनेक पुरस्कार..
सफलता ही माप है..!

विज्ञान मानवता है
यह मानते हुए कि यह लाभ के लिए है
उस क्रम में खोजें.
उपलब्धियां
साराभाई के जीवन में
अनुसंधान हमेशा होता है
इस तरह अंतरिक्ष बन गया
वह महान वैज्ञानिक..

– के वी शर्मा
विशाखापट्टनम
(7075408286)

## डिनो पार्क में आग



**विशाखापट्टनम (विशाखा समाचार)** : विशाखापट्टनम के बीच रोड स्थित डिनो पार्क में अचानक आग लग गई। अचानक भीषण आग फैल गई और पूरा डिनो पार्क आग की लपटों में घिर गया। मामले की जानकारी होने पर पार्क के कर्मचारी मौके पर पहुंचे और तुरंत अग्निशमन विभाग और पुलिस को सूचित किया। घटना के बारे में अभी अधिक जानकारी नहीं मिल पाई है।

## "तेलुगु शक्ति" बी.वी. राम एमएलसी चुनाव से बाहर हो गए



**विशाखापट्टनम (विशाखा समाचार)** : "तेलुगु शक्ति" के अध्यक्ष बी.वी.राम ने कहा कि, तेलुगु शक्ति पार्टियों से परे तेलुगु जाति के हितों के लिए एक सतत संघर्ष है। यह व्यक्तिगत लड़ाई नहीं बल्कि वाईसीपी नेताओं के साथ एक प्रक्रियात्मक लड़ाई है। तेलुगु शक्ति के अध्यक्ष बी.वी. राम ने घोषणा की है कि हालांकि वह एमएलसी चुनाव लड़ने का इरादा रखते हैं, लेकिन वह बोत्सा के शब्द का सम्मान करते हुए एमएलसी चुनाव प्रतियोगिता से हट रहे हैं। मंगलवार को उन्होंने वीजेएफ प्रेस क्लब में आयोजित मीडिया कॉन्फ्रेंस में मीडिया की मौजूदगी में बोत्सा सत्यनारायण से फोन पर बात की.

उन्होंने कहा कि वह नामांकन करने के लिए तैयार हैं क्योंकि तेलुगु देशम पार्टी ने उम्मीदवार की घोषणा नहीं की है. लेकिन नामांकन के समय दस नगरसेवकोंध्एमपीटीसीध्जेडपीटीसी के हस्ताक्षर की आवश्यकता होती है। इन परिस्थितियों में, भले ही तेलुगु देशम और जनसेना पार्टियों में उनके जानने वाले लोग हों, उनसे हस्ताक्षर करने के लिए कहना उचित नहीं है, इसलिए उन्होंने आपसे उन दस लोगों को भेजने के लिए कहा, जिन्हें हस्ताक्षर करने की आवश्यकता है। इस पर प्रतिक्रिया देते हुए, बी.वी.राम ने घोषणा की कि वह एमएलसी चुनाव प्रतियोगिता से हट रहे हैं क्योंकि उन्होंने कहा कि अगर वह बिना किसी प्रतिस्पर्धा के एल्डर्स हाउस के लिए चुने जाते हैं तो उन्हें सम्मानित किया जाएगा। इस बीच उन्होंने कहा कि तेलुगु देशम पार्टी और सभी पार्टियों के साथ उनके अच्छे रिश्ते हैं। इस अवसर पर बी.वी.राम ने कहा कि तेलुगु शक्ति तेलुगु लोगों के विकास के लिए लगातार संघर्ष करती रहेगी। वे पार्टियों की परवाह किए बिना तेलुगु जाति के विकास के लिए अपनी लड़ाई जारी रखेंगे।

# दावा खानश में लोगो का लाइन



**विशाखापट्टनम (विशाखा समाचार)** : जलवायु परिवर्तन के कारण बीमारियाँ बढ़ रही हैं। लोग बुखार, सर्दी, गले में खराश, खांसी, उल्टी और दस्त से पीड़ित होकर अस्पतालों की कतार में लग रहे हैं। किसी भी अस्पताल में वायरल फीवर के पीड़ितों की भीड़ लगी रहती है।

हर घर से कम से कम एक व्यक्ति वायरल बुखार का शिकार है। बरसात का मौसम, कुछ दिनों से मौसम खराब होने के कारण जहरीले बुखार की संख्या बढ़ गयी है. दस दिनों से विभिन्न प्रकार के बुखार से पीड़ित लोगों की संख्या चिंताजनक है. एक बुखार अस्पताल में प्रतिदिन 600 से 700 ओपी होते हैं। सामान्य दिनों में यहां 300 से 400 लोग ही आते हैं। मौसमी बदलावों के कारण यह संख्या लगभग पांच गुना बढ़ जाती है।

प्रतिदिन मरीजों की संख्या 30 से 40 रहती है। इनमें से ज्यादातर हेपेटाइटिस, चिकन पॉक्स, डेंगू और जहरखुरानी के शिकार हैं। न सिर्फ फीवर हॉस्पिटल बल्कि उस्मानिया, गांधी और निलोफर हॉस्पिटल में भी वायरल फीवर से पीड़ितों की संख्या बढ़ गई है. प्रत्येक अस्पताल में प्रतिदिन मरीजों की सामान्य संख्या से 500 सौ अधिक मरीज होते हैं। डॉक्टरों का कहना है कि ओपी की बढ़ी हुई मात्रा वायरल बुखार पीड़ितों के कारण भी है। लोगों को सलाह दी जाती है कि वे खांसी, सर्दी, गले में खराश और बुखार जैसे लक्षणों को नजरअंदाज न करें और इलाज के लिए तुरंत अस्पताल जाएं।

## स्थितप्रज्ञ फाउंडेशन ने किया प्रतियोगिताओं का आयोजन



**विशाखापट्टनम (विशाखा समाचार)** : स्थितप्रज्ञ फाउंडेशन ने स्थानीय पांडुरंगा स्वामी पार्क के कन्वेंशन हॉल में छात्रों के लिए कला और शिल्प, सार्वजनिक भाषण, निबंध लेखन, क्विज, ड्राइंग, पोस्टर मेकिंग, फायरलेस कुकिंग, गायन, फैंसी ड्रेस में प्रतियोगिताओं का आयोजन किया और विजेताओं को पुरस्कार दिए। इन प्रतियोगिताओं के विजेताओं को स्थितप्रज्ञ फाउंडेशन द्वारा पुरस्कार दिए गए, आईआरएएस आयकर उपायुक्त मधुसूदन राव कार्यक्रम के मुख्य अतिथि थे और उन्होंने विजेता छात्रों को पुरस्कार दिए। मधुसूदन राव ने कहा कि स्थितप्रज्ञ फाउंडेशन के कार्यक्रम छात्रों के लिए बहुत उपयोगी हैं। स्थितप्रज्ञ फाउंडेशन के प्रबंध ट्रस्टी वाईवीवी सत्यनारायण ने कहा कि छात्रों को बड़े लक्ष्य तय करने चाहिए और उन्हें हासिल करने के लिए कड़ी मेहनत करनी चाहिए इस कार्यक्रम में सुनीता लावण्या सहायक गवर्नर रोटरी क्लब, स्थितप्रज्ञ फाउंडेशन ट्रस्टी प्रदीप और अन्य सदस्यों ने भाग लिया।

विशाखासमाचार हिंदी पृष्ठ में अपनी विज्ञापन, न्यायालय नोटिस, नाम सुधार, निविधा अनुसूचना, अनूदित कार्य, अन्य के लिए संपर्क करें - के.वी.शर्मा- 7075408286, राघवेंद्र मिश्रा - 8464006295.

# ఎ డే ఆఫ్ గ్రీట్, మీట్ అండ్ ట్రీట్ ఫర్ సీనియర్ సిటిజన్స్ పోస్టర్ విడుదల



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం ఉదయం విశాఖపట్నం జిల్లా సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యాలయంలో, రాణి చంద్రమణి హాస్పటల్ ప్రాంగణంలో ఎ డే ఆఫ్ గ్రీట్, మీట్ అండ్ ట్రీట్ ఫర్ సీనియర్ సిటిజెన్స్ పోస్టర్ ను విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమం విశాఖపట్నం జిల్లా సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు అల్లూరి సీతా రామ రాజు విజ్ఞాన కేంద్రం సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. పోస్టర్ ను VDSCWA ప్రెసిడెంట్ కె. మంగపతి రాజు, సెక్రటరీ జనరల్ డా.పి.కె.జోస్, ASVK నిర్వాహకులు ఎం.ఆర్.డి. రాజు, డా. కె. రమాప్రభ, వి.సి.సి, సీనియర్ సిటిజన్స్ భాస్కర దేవి, రిటైర్డ్ ప్రొఫెసర్, సన్యాసి నాయుడు, రిటైర్డ్ జడ్జి, అడ్వకేట్ భారతి, కుమార మంగళం, ప్రభుత్వ రంగ సంస్థల పెంక్షనర్స్ అసోసియేషన్, పాండురంగ, ఎల్ఐసి పెంక్షనర్స్ అసోసియేషన్, డా. శీతల్, సునీత, నరసింగ రావు, నాగేశ్వరరావు మొ,, వారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం సీనియర్ సిటిజన్స్ కి ఒక వేడుక, స్నేహాన్ని పెంపొందించడం మరియు వారిని శక్తివంతం చేయడం కోసం. ఈ కార్యక్రమం 10 సెప్టెంబర్ 2024 ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు అల్లూరి సీతారామ రాజు విజ్ఞాన కేంద్రంలో జరుగుతుంది. ఈ కార్యక్రమంలో అకడమిక్ మరియు సాంస్కృతిక కార్యక్రమాల పోటీలు జరుగుతాయి. అకడమిక్ లో 1. పెయింటింగ్, 2. పద్యాలు పోటీలు, 3. క్విజ్, 4. మెమరీ టెస్ట్, 5. స్టోరీ రైటింగ్, 6. కవితలు రాయడం, 7. కథ చెప్పడం 8. రోజువారీ వార్తాపత్రిక పఠనం, 9. ఇంటర్నెట్ శోధన, 10. ఉపన్యాసం 11. ఫాన్సీ డ్రెస్, సాంస్కృతిక కార్యక్రమాలలో 1. గానం, 2. మోనో యాక్షన్ 3. దేశభక్తి గీతాలాపన, 4. జానపద గీతాలాపన 5. పౌరాణిక పద్యాలు, 6. శాస్త్రీయ నృత్యం 7. మిమిక్రీ, 8. స్టాండప్ కామెడీ 9. వాయిద్య సంగీతం, 10. నృత్యం అంశాలు పోటీలలో వుంటాయి. విజేతలకు బహుమతులు మరియు అందరికీ పార్టిసిపెంట్ సర్టిఫికేట్, ఇతర ఆకర్షణలు ప్రతి అరగంటకు లక్కీ డిప్ వుంటుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఎవరైనా పాల్గొనవచ్చు. సీనియర్ సిటిజన్స్, పెంక్షనర్స్ అసోసియేషన్స్ వారి సభ్యులను ప్రోత్సహించి పాల్గొనేలా చూడాలి. పాల్గొనే వారు రూ.200 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించి పేరు నమోదు చేసుకోవాలి. వివరాల కోసం డాక్టర్ పి.కె. జోస్ 9440156638, డాక్టర్ కె. రమాప్రభ 9492348428 సంప్రదించండి.

# సింహాద్రి నాధుడి ఆశీస్సులు ఆనందదాయకం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రపంచంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న సింహాచలం శ్రీ వరహాల లక్ష్మీ నృసింహ స్వామి అత్యంత మహిమాన్వితులని, అటువంటి స్వామి జ్ఞాపికను తనకు అందచేయడం ఎంతో సంతోషం కలిగిస్తుందని ప్రముఖ సినీ హీరో విక్రమ్ అన్నారు.. తంగళాన్ సినిమా ప్రమోషన్ కోసం మంగళవారం విశాఖ వచ్చిన హీరో విక్రమ్,హీరోయిన్ మాళవికళలను సింహాచలం దేవస్థానం ధర్మ కర్తల మండలి మాజీ సభ్యులు, జాతీయ జర్నలిస్ట్ ల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మర్యాదపూర్వకంగా కలుసుకుని వారికి సింహాద్రి నాధుడు జ్ఞాపిక బహుకరించారు. ఈ సందర్భంగా పురాతనమైన, అత్యంత ప్రాచుర్యం పొందిన సింహాద్రినాధుడు ఆలయ విశిష్టతను విక్రమ్ కు శ్రీను బాబు వివరించారు... ఆ వరాహ నారసింహ స్వామి ఆశీస్సులతో తమ సినిమా పూర్తిగా విజయవంతము కావాలని ఇందుకు అన్ని బాషల అభిమానులు తో పాటు తనను అత్యధికముగా అభిమానించే తెలుగు ప్రేక్షకుల ఆశీస్సులు కోరుకుంటున్నట్లు విక్రమ్ ఆకాక్షించారు.

# సిబిఐకి కోల్‌కతా హత్యకేసు




**కోల్‌కతా :** పశ్చిమబెంగాల్‌లో జూనియర్ వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసు దర్యాప్తును సిబిఐకి బదిలీ చేస్తూ కోల్‌కతా హైకోర్టు మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రాథమికంగా ఈ కేసు దర్యాప్తులో గణనీయమైన పురోగతి కనిపించడం లేదని జస్టిస్ టి.ఎస్. శివజ్ఞానం నేతృత్వంలోని డివిజన్ బెంచ్ పేర్కొంది. యంత్రాంగం బాధితురాలి లేదా బాధితురాలి కుటుంబంతో లేదని పేర్కొనడం సమంజసమేనని కోర్టు పేర్కొంది.

ఆగస్ట్ 14 ఉదయం 10.00 గంటలకల్లా కేసు డైరీ, ఇతర రికార్డులను సిబిఐకి అప్పగించాల్సిందిగా కోర్టు ఆదేశించింది. సమ్మె విరమించాలని నిరసన తెలుపుతున్న జూనియర్ వైద్యులను కోర్టు కోరింది. ఈ కేసు మొదట్లో ప్రిన్సిపాల్‌పై హత్య కేసు ఎందుకు నమోదు చేయలేదని, తాలా పోలీస్ స్టేషన్‌లో అసహజ మరణంగా ఎందుకు నమోదు చేశారని చీఫ్ జస్టిస్ ప్రశ్నించారు.

ట్రైనీ మృతదేహం రహదారిపై కనిపించలేదని, ఆస్పత్రి సూపరింటెండెంట్ లేదా ప్రిన్సిపల్‌పై ఫిర్యాదు చేయాలని జస్టిస్ టి.ఎస్. శివజ్ఞానం, జస్టిస్ హిరణ్మరు భట్టాచార్యలతో కూడిన డివిజన్ బెంచ్ పేర్కొంది. ఘటన జరిగిన ఆర్.జి కార్ ఆసత్రి ప్రిన్సిపల్ పదవికి రాజీనామా చేసిన సందీఫ్ కుమార్ ఘోష్‌ను కొన్ని గంటల్లోనే మరో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ పదవిని బహుమతిగా ఎలా ఇచ్చారని జస్టిస్ శివజ్ఞానం ప్రశ్నించారు.

"అయన చాలా పలుకుబడి కలిగిన వ్యక్తి అని, మీ క్లయింట్‌ను ఇంటికి పంపండి" అని జడ్జి వ్యాఖ్యానించారు. ఘటన అనంతరం ఆర్‌జి కార్ ప్రిన్సిపల్ నుండి వాంగ్మూలం ఎందుకు నమోదు చేయలేదని కోర్టు ప్రశ్నించింది. అయనను ఎందుకు రక్షిస్తున్నారు. ఆయన వాంగ్మూలమే అధారం.. ఏదో మిస్సైంది అని కోర్టు పేర్కొంది.

ఈ కేసులో సిబిఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ మృతురాలి కుటుంబసభ్యులు, పలువురు పిటిషనర్లు కోల్‌కతా హైకోర్టును ఆశ్రయించారు.

# యువ జీవన సేవా సంఘం హర్ ఘర్ తిరంగా యాత్ర



**చింతపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రతి ఇంటిపై తిరంగా జెండా ఎగరాలి.. జాతీయ వాద భావజాలంతో ప్రతి ఒక్కరూ పని చేయాలి' అని కేంద్ర ప్రభుత్వం పిలుపుతో చింతపల్లి సాయి నగర్ వీధికి చెందిన యువ జీవన సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు హర్ ఘర్ తిరంగా యాత్రను నిర్వహించారు. సేవా సంఘం అధ్యక్షుడు కదుల్ల మధుసూదనరావు అధ్యక్షతన సంఘ సభ్యులతో కలిసి సాయి నగర్ వీధిలో దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను గుర్తుచేస్తూ, ప్రతి ఇంటా జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని ఇంటింటా తిరిగి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరిలో జాతీయతాభావం, దేశభక్తిని, జాతీయ ఐక్యతను పెంపొందించేందుకు తమ వంతు ప్రయత్నంగా హర్ ఘర్ తిరంగా యాత్రను ప్రభుత్వం పిలుపుతో స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నామన్నారు. మన 78 ఏళ్ల స్వేచ్ఛ జీవితానికి గుర్తుగా, నాటి స్వాతంత్ర్య పోరాటయోధుల బలి దానాలను స్మరించుకుంటూ అలాంటి మహనీయుల జ్ఞాపకార్థం ప్రజలు ప్రతి ఇంట, దుకాణం, కార్యాలయాలలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి వారందరికీ నివాళులర్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సేవా సంఘం ఉపాధ్యక్షుడు ఎల్ శివ, సెక్రటరీ డి చిన్నబాబు, సంఘ సభ్యులు, సాయి నగర్ వీధి పెద్దలు, యువత తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల బాటలో పయనిద్దాం... భావితరాలకు స్ఫూర్తిగా నిలుద్దాం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మన కోసం.. మన దేశం కోసం అహర్నిశలూ శ్రమించి, స్వాతంత్ర్య సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసిన మహనీయుల సేవలను స్మరించుకుంటూ వారి బాటలో పయనిద్దామని, వారిలాగే భావితరాలకు స్ఫూర్తిగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ నెల 9 నుంచి జరుగుతున్న హర్ ఘర్ తిరంగా ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం స్థానిక బీచ్ రోడ్డులో హర్ ఘర్ తిరంగా యాత్ర నిర్వహించారు. జిల్లాలోని వివిధ విభాగాల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై... హర్ ఘర్ తిరంగా అంటూ నినదిస్తూ మువ్వెన్నల జెండా చేత బట్టి ముందుకు సాగారు. వీక్షకుల్లో జాతీయ భావాన్ని, స్ఫూర్తిని నింపే ప్రయత్నం చేశారు.

హర్ ఘర్ షెడ్యూల్ లో భాగంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప ముఖ్య అతిథులుగా పాల్గొని జెండా ఊపి హర్ ఘర్ తిరంగా యాత్రను ప్రారంభించారు. ఈ క్రమంలో యూసీడీ, ఐసీడీఎస్, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హర్ ఘర్ మేళాను తిలకించారు. అక్కడ ప్రదర్శనలో ఉంచిన వివిధ వస్తువులను పరిశీలించారు. అనంతరం ప్రతిజ్ఞ చేసి విద్యార్థులు, అధికారులు, క్రీడాకారులతో కలిసి ర్యాలీగా సాగారు.

ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన వారిని ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగించారు. దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటంలో సమర యోధులు ఎంతో కృషి చేశారని, ఎన్నో త్యాగాలను చేశారని గుర్తు చేశారు. వారి త్యాగాలను, సాహసాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. వారి బాటలో పయనించి యువత సూపర్ పవర్ గా ఎదగాలని ఆకాంక్షించారు. తోట వారికి తోడ్పడాలని, సామాజిక సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా లాంటి కార్యక్రమాల ద్వారా ప్రతి భారతీయ పౌరుడూ జాతీయ భావాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. దేశ ప్రయోజనాలు, సమాజ హితం కోసం అంకితభావంతో పని చేయాలని హితవు పలికారు. పింగళి వెంకయ్య లాంటి మహానుభావులు రాష్ట్రం నుంచి స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామ్యమయ్యారని గుర్తు చేశారు. జిల్లా నుంచి అల్లూరి సీతారామరాజు వీరోచిత పోరాటం చేసి స్వాతంత్ర్య సంగ్రామంలో మనకంటూ ఓ స్థానాన్ని పదిలపరిచారని పేర్కొన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత విశేషాలను స్ఫూర్తిగా తీసుకొని, వారి ఐడియాలజీకి అనుగుణంగా అన్ని రంగాల్లో అనూహ్యమైన వృద్ధి ఫలాలను సాధించాలని సూచించారు. నేడు భారత ఆర్థిక వ్యవస్థ ప్రపంచలోనే నాలుగో స్థానంలో నిలిచిందన్నారు. మహిళలు, యువత ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా పయనించాలని, అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. భారత దేశం మరింత ప్రగతి పథంలో పయనించేలా మనమంతా సమష్టి కృషి చేయాల్సి ఉందని పేర్కొన్నారు. జాతీయ జెండా రంగుల మాదిరిగా సమాజంలోని అందరూ కలిసి మెలసి ఉండాలని, ధైర్య సాహసాలు కలిగి ఉండాలని, భిన్నత్వంలో ఏకత్వం భావాన్ని పెంపొందించాలని ఉపదేశించారు.

కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, పోలీస్ జాయింట్ కమిషనర్ ఫక్కీరప్ప, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జిల్లా టూరిజం అధికారిణి జ్ఞానవేణి, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ రామారావు, బీసీ కార్పొరేషన్ ఈడీ శ్రీనివాసరావు, డీఎస్డీవో జూన్ గ్యాలియెట్, యూసీడీ పీడీ ఫణిరాం, డీఐపీ ఆర్వో ఎస్.వి. రమణ, డీఆర్డీఏ పీడీ, జిల్లా యువజన అధికారి, జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులు, వివిధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# స్థితప్రజ్ఞ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పోటీలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థితప్రజ్ఞఫౌండేషన్ వారు స్థానిక పాండురంగ స్వామి పార్క్ వద్దనున్న కన్వెన్షన్ హాల్లో విద్యార్థిని విద్యార్థులకు ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, పబ్లిక్ స్పీచ్, ఎస్సే రైటింగ్, క్విజ్, డ్రాయింగ్, పోస్టర్ మేకింగ్, ఫైర్ లెస్ కుకింగ్, సింగింగ్, ఫ్యాన్సీ డ్రెస్‌లు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంద చేసినారు ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొన్నారు.ఈ పోటీలలో విజేతలకు స్థితప్రజ్ఞ ఫౌండేషన్ వారు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధుసూదన్ రావు ఐఆర్ఎస్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ఇన్కమ్ టాక్స్ విచ్చేసి విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేసినారు. మధుసూదన్ రావు మాట్లాడుతూ స్థితప్రజ్ఞ ఫౌండేషన్ వారు చేస్తున్న కార్యక్రమాలు విద్యార్థిని విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అభినందించినారు స్థితప్రజ్ఞ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వైవివి సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులుపెద్ద పెద్ద గోల్స్ నిర్ణయించుకుని వాటిని సాధించడం కోసం కృషి చేయాలని సూచించారు ఆంధ్ర విశ్వవిద్యాలయం ఫైనాన్స్ ఆఫీసర్ సూర్యరావు గారు మాట్లాడుతూ విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల పై కూడా శ్రద్ధ చూపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యాపారవేత్త కొప్పు చిరంజీవి రావు గారు,మోదాంబికా గారు,వై చిన్నయ్య దొరగారు, కే సునీత లావణ్య అసిస్టెంట్ గవర్నర్ రోటరీ క్లబ్, స్థితప్రజ్ఞ ఫౌండేషన్ ట్రస్టీ ప్రదీప గారు మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

# నేడు 10వేల మంది విద్యార్థులచే త్రివర్ణపతాక ప్రదర్శన

## సన్ అధ్యక్షులు బసవ కృష్ణమూర్తి



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భారత స్వాతంత్ర్య దినోత్సవం ను పురస్కరించుకొని విశాఖ ప్రభుత్వ మహిళా కళాశాల ఎదురుగా ఉన్న జీవీఎంసీ సెంట్రల్ పార్క్ వేదికగా 10 వేల మంది విద్యార్థులచే బుధవారం త్రివర్ణపతాక ప్రదర్శనను నిర్వహించను న్నట్లు స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్స్ వ్యవస్థాపక అధ్యక్షులు రాజేటి బసవ కృష్ణమూర్తి తెలిపారు. స్థానికం గా మంగళవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో ఆయన పేర్కొంటూ జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్య జయంతి ని పురస్కరించుకొని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ న్యాయ కళాశాల వేదికగా ఆగష్టు 2వ తేదీన జెండా ఊంఛా రహే హమారా కార్యక్రమం ను ప్రారంభించామని, ఈ నెల 31 వ తేదీన పాడేరు లోముగింపు కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. సుమారు 25 వేల చదరపు అడుగుల గల త్రివర్ణ పతాక ప్రదర్శనను అందరూ విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఉత్తరాంధ్ర విద్యార్థి సేవ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి మాట్లాడుతూ విద్యార్థుల్లో దేశభక్తి, జాతీయ సమైక్యత భావాలను పెంచడమే లాక్ష్యం గా స్టూడెంట్స్ యునైటెడ్ నెట్వర్క్స్ చేపట్టిన భారీ త్రివర్ణ పతాక ప్రదర్శన కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమం లో సన్ కార్యవర్గ సభ్యులు గొల్ల ప్రదీప్ రాజు, కర్రి నరేష్, ఇషాక్ మొహ్మద్, పీవీకె కుమార్ శివ దలై తదితరులు పాల్గొన్నారు.

# కలిగొట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15న పలు సేవా కార్యక్రమాలు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** స్థానిక చిన్న బజారు వద్ద గల కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం (ఆగష్టు 15) పలు సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు. స్థానికం గా సోమవారం విడుదల చేసిన పత్రిక ప్రకటన లో పేర్కొంటూ తన కుమార్తె కలిగొట్ల స్నిగ్ధ శ్రీ జయంతి సందర్భం గా తమ కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆవిష్కరణ, కేక్ కత్తిరింపు అనంతరం నిరుపేదలకు నిత్యావసర సరుకుల పంపిణీ పేద పిల్లలకు దుస్తులు మజ్జివలసలో అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి నెల సరిపడా నిత్యావసర సరుకులు, ఆర్థిక సహాయం, తాటితూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గ్రంధాలయ స్థాపనకు ఆర్థిక సహాయం, భీమిలి గొల్లవీధిలో వయోభారం తి ఆర్థిక ఇబ్బంది పడుతున్నరిక్షా కార్మికునికి ఆర్థిక సహాయం, కీటిన్ పేట లో అందునికి సహాయం, చివరిగా భీమిలికి చెందిన ఉపాధ్యాయులు పొత్తూరు రాజేంద్ర ప్రధాన వర్మ చే రచించబడిన పుస్తకాన్ని ఆవిష్కరణ చేయనున్నట్లు ఫౌండేషన్ అధ్యక్షులు శ్రీరామ చంద్రమూర్తి తెలిపారు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839, 9160190123
Hyderabad (Sai Ganesh) : Cell : 9030841841, Kakinada (K.B. Ramarao): Cell: 9949413661, Parawada (satyanarayana): Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Bheemili (D.V.Chalapathi Rao) : Cell: 9849603258, Office (Raghunath) : 7013785256. Arilova (D.Venkatesh) : 73825 85777. Maddilapalem (G.Raamakrishna) : 99084 24231, Yelamanchili (P.S.N. Murthy) : 83095 38789 Anakapalli (M.Krishna Rao) : 63023 75539
Parvathipuram (S.S.Naidu) : 94900 27519 Chintapalli (Srinivas) : 94923 40861 Chodavaram (BVR Murthy) : 81431 22188

గమనిక : ఇక్కడ ఇవ్వబడిన పేర్లు కలిగిన వారిని మాత్రమే విశాఖ సమాచారమ్ దినపత్రికకు విలేఖరులుగా గుర్తించవలెను. ఇక్కడ పేరు లేకుండా ఎవరైనా విశాఖ సమాచారమ్ ప్రతినిధిగా చెబితే నమ్మవద్దు.